# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




సోమవారం 2, డిసెంబర్ 2024 8 పేజీలు


## ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం

### సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం

### 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్..



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

2లో



- గులాబీ శ్రేణుల్లో జోష్ నింపిన సమావేశం
- అధిక సంఖ్యలో హాజరైన కార్యకర్తలు
- ఊహించని రీతిలో విజయవంతమైన సమావేశం
- కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన నాయకులు
- "తెల్లం"కు రాజకీయ భవిష్యత్తు ఉండబోదని జోస్యం

## రాబోయే రోజుల్లో

# రాజ్యం మనదే





చర్ల, (సూర్య మేజర్ న్యూస్)- స్వలాభం కోసం బిఆర్ఎస్ పార్టీ నుంచి నాయకులు వలస పోయారే తప్ప కార్యకర్తలు పార్టీ వెన్నంటే ఉన్నారని సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్తలు అక్షర సత్యాలు అని నిరూపితమయ్యాయి. ఆదివారం చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన బిఆర్ఎస్ మండల స్థాయి విస్తృత సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర నాయకుడు ఎనుముల రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశం ఆద్యంతం ఎంతో ఉత్తేజభరితంగా జరిగింది. పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

2వ పేజీలో...



## సింగరేణి వై జంక్షన్

# యమ డేంజర్

### వేరు వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి

### ప్రమాదాలకు నిలయంగా కిష్టారం టు సత్తుపల్లి హైవే రోడ్డు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : కిష్టారం గ్రామం సత్తుపల్లి పట్టణానికి మధ్య హైవే రోడ్డు ప్రమాదాలకు నిలియంగా మారింది. సింగరేణి గని ప్రభావిత ప్రాంతం కావడంతో బొగ్గు రవాణాకు వేచి ఉండే లారీల రద్దీ ఎక్కువ. రోడ్లపై సరైన డివైడర్ నిర్మాణం ప్రమాద సూచికలు లేకపోవడంతో వాహనాల స్పీడుకు బ్రేకుల్లేకుండా పోయాయి. ఈ మార్గంలో నిత్యం ఏదో ఒక ప్రమాదంలో ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్న అధికారులు అంటి ముట్టినట్టు వ్యవహరించడం కోసం మెరుపు.

2వ పేజీలో...



## లక్ష కొట్టు.....

# డబుల్ బెడ్ రూమ్ పట్టు

- అప్పనంగా ఇళ్లను అమ్ముకున్న వైనం
- సూర్య కథనంతో ఉలిక్కిపడ్డ మాజీలు
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్): చర్ల మండల కేంద్రంలోని లక్ష్మీ కాలనీలో రెండవ విడతగా నిర్మించిన 25 డబుల్ బెడ్ రూమ్ లను ఇద్దరు మాజీ ప్రజా ప్రతినిధులు, ఒక అధికారి సహకారంతో అమ్ముకుంటున్నారని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి కొందరు వ్యక్తులు భుజాలు తడుముకుంటున్నారు. అబ్బే మాకేమీ తెలియదు అంటూ బుకాయిస్తూ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. అనర్హులకు రెండు పడక గదుల ఇళ్లను కట్టబెట్టడంపై స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, గిరిజన సంఘాల నేతలు మండిపడుతున్నారు.

2లో



## ఇల్లందులో ఘనంగా

# ఉర్సు మహోత్సవం



- అంగరంగ వైభవంగా హజ్రత్ నాగుల్ మీరా మౌలా చాన్ నిషానీలతో భారీ జులూస్
- చూపరులను ఆకర్షించిన గుర్రం బగ్గీలు, ఒంటెలు, వివిధ కళాకృతులు
- కేరళ, మహారాష్ట్ర, హైదరాబాద్ ల నుండి వచ్చిన కళాకారులు ఆటపాటలు
- పట్టణ ప్రజల్లో భక్తి చింతన కల్పించిన దుర్గా నిర్వాహకులు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు హజరత్ నాగుల్ మీరా మౌలాచాన్ దర్గా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నాడు స్థానిక రెండవ నెంబర్ బస్తి లో గల హజరత్ ఖాసిం దులహ దర్గా వద్దనుండి నాగుల్ మీరా నిషానీలను పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.

2లో

## రైతు పండుగ విజయవంతం పట్ల మంత్రి కి పీసీసీ చీఫ్ అభినందనలు



7లో




## హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి



- యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యం
- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ

8లో

## నేడు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న

# రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాల్లో పర్యటించనున్న మంత్రి
- నేలకొండపల్లిలో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ



7లో

## ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం

మొదటి పేజీ తరువాయి




ఉత్సాహంగా సాగిన 2కే రన్‌లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. ఆటలను ఎదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేదని అన్నారు . ప్రజలకు,యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు .ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వై జంక్షన్ యమ డేంజర్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఉకే.రాజు, స్వరూప దంపతులు తమ ఇద్దరి పిల్లలతో దైవదర్శనానికి చిన్న తిరుపతి వెళుతుండగా స్థానిక సింగరేణి సమంత క్యాంపు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కగా నిలిపి మిత్రుడు ప్రసాద్ కొరకు ఎదురుచూస్తుండగా గుర్తు తెలియని లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాలుడు యశ్వంత్ (4సం") ఘటన స్థలంలోనే మరణించాడు. మధ్యాహ్నం 3 గంటలకు మరో ఘటన సత్తుపల్లి నుండి తమ స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం వెళుతుండగా కిష్టారం ఓ.సి సమీపంలో గుర్తుతెలియని వాహన ఢీకొట్టడంతో గొల్లమండల రామకృష్ణ (32సం") మృతి చెందాడు. ఇలాంటి ఘటనలు జరిగిన ప్రతిసారి రోడ్లపై డివైడర్ నిర్మించాలని,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు, ప్రభుత్వ అధికారులకు అర్జీలు పెట్టుకున్న అధికారులు పట్టించుకోవడంలేదని పరిసర గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మరణాలు అధికారులకు కనువిప్పు కావాలని తక్షణమే రోడ్డుపై డివైడర్ నిర్మాణం ,సెంటర్ లైటింగ్ఏర్పాటుచేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## లక్ష కొట్టు... డబుల్ బెడ్ రూమ్ పట్టు

మొదటి పేజీ తరువాయి

అర్హులైన పేదవారిని గుర్తించి లాటరీ పద్ధతిలో ఇళ్లను పంపిణీ చేయవలసి ఉండగా....చెప్పినట్టు వినే అధికారి తమ చేతిలో ఉన్నాడనే ధైర్యంతో ఇష్టారీతిన ఇళ్లను అమ్ముకున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించాల్సిందేనని అంటున్నారు. ఈ వ్యవహారంలో కేవలం రెవెన్యూ శాఖ మాత్రమే కాకుండా విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు కూడా పాలుపంచుకున్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లకు ప్రభుత్వం పేరున ఇంటి నెంబర్ల ప్రకారం కరెంటు బిల్లులు నమోదు చేయవలసి ఉండగా రెండో విడతల నిర్మించిన 25 ఇళ్లకు మాత్రం ఆక్రమించుకున్న వారి పేరు మీదనే ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అర్హులైన పేదవారిని గుర్తించి లాటరీ పద్ధతిలో సదరు 25 ఇళ్లను అప్పగించే పరిస్థితి వస్తే మాజీలకు డబ్బులు ఇచ్చి ఇళ్లను ఆక్రమించుకున్న వారు సొమ్ము పోయి శని పట్టె అన్న చందంగా ఆవుతారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చర్ల ఉమ్మడి గ్రామపంచాయతీలో నివసించే వారు కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చిన వారికి కూడా సదరు మాజీలు ఇంటికి లక్ష రూపాయల చొప్పున తీసుకొని డబుల్ బెడ్ రూమ్లను కట్టబెట్టారని సమాచారం. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని 25 ఇళ్ళను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని అర్హులైన పేదవారికి లాటరీ పద్ధతిలో పంపిణీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పేదవారికి అన్యాయం చేసినవారిని శిక్షించాలి

### పున్నం రామకృష్ణ.... సీనియర్ కాంగ్రెస్ నాయకులు



ఉమ్మడి గ్రామపంచాయితీలోని అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ లను ఇవ్వకుండా స్వలాభం కోసం అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారికి తగిన శిక్ష విధించాలి. దరఖాస్తులు స్వీకరించకుండా, లాటరీ తీయకుండా ఎలా కట్టబెడతారు? ఆ ఇళ్ళు ఏమైనా వారి తాతల నాటి ఆస్థినా ఇష్టం వచ్చినట్టు పంచడానికి? పేదలకు అన్యాయం జరిగితే ఎంతటివారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదు.

## రాబోయే రోజుల్లో రాజ్యం మనదే

మొదటి పేజీ తరువాయి



అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా ఇస్తానన్న రైతు భరోసా ఖరీఫ్ కాలం చివరకు వచ్చి కోతలు పూర్తవుతున్నా ఇంకా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఉచిత బస్సు ప్రయాణం తప్ప కాంగ్రెస్ పార్టీ మహిళలకు చేసిందేమీ లేదని, వారు చేసిన పనికి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలను, మోడల్ పాఠశాలలను స్థాపించగా కాంగ్రెస్ పార్టీ మాత్రం అందులోని విద్యార్థులకు సరైన భోజన సదుపాయం కూడా అందించడం లేదని మండిపడ్డారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా వసతిగృహాల్లో చిన్నారుల మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు, వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్లు పెంపుదల చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ పెన్షన్లు పెంచకపోగా నెలనెలా ఇచ్చే డబ్బులను కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. జర్నలిస్టులను ఎన్నికల సమయంలో వినియోగించుకొని గెలిచిన తర్వాత వారిని తీసివేస్తూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను బిఆర్ఎస్ కుటుంబంలో ఒక భాగంగానే చూసాము తప్ప వేరుగా చూడలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుడు మీద ఒట్లు వేస్తూ కేసీఆర్ ను తిట్లు తిడుతూ రాష్ట్ర సంపదకు తూట్లు పొడుస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే చిల్లర ఆరోపణలు పట్టించుకోమని, తాటాకు చప్పుళ్ళకు భయపడొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కేవలం తమ స్వంత లాభం కోసమే బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లి కొందరు నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని అలాంటివారు పార్టీని వీడిపోవడమే మంచిదని అభిప్రాయపడ్డారు. అతి త్వరలో పార్టీలో ఉన్న కోవర్టులను ఏరిపారేస్తామన్నారు. కాంగ్రెస్ గూటికి చేరిన కొందరు నాయకులు అక్కడ పొసగ లేక మళ్లీ బిఆర్ఎస్ పార్టీకే వస్తామని బతిమిలాడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కన్నతల్లివంటి పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన వారిని మళ్ళీ చేర్చుకునే ప్రసక్తి ఉండదని తెలిపారు. నాయకులు కార్యకర్తలు ఎంతో శ్రమించి గత ఎన్నికలలో డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపిస్తే ఒక నెల తిరగకుండానే ఆయన పార్టీ మారి టిఆర్ఎస్ విమర్శిస్తున్నాడన్నారు. కార్యకర్తల కష్టంతో గెలిచి వారిని మోసం చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు రాజకీయ భవిష్యత్తు ఉండబోదని జోస్యం చెప్పారు. రాముడు నడయాడిన ధర్మ భూమిలో కాంగ్రెస్ నాయకులు అధర్మ బాటలో నడుస్తున్నారన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసి రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా నాయకులు కార్యకర్తలను ఉత్తేజపరిచి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతున్నంత సేపు సభా ప్రాంగణం మొత్తం ఈలలు చప్పట్లతో దద్దరిల్లిపోయింది. మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరవడం వల్ల సభా ప్రాంగణం నిండిపోయి కొందరు కార్యకర్తలు బయటనే నుంచొని ప్రసంగాలు మొత్తం ఆలకించడం విశేషం. టిఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన ఈ సమావేశాన్ని చూసి రాబోయే ఎన్నికలలో కారు అత్యధిక స్థానాలను కొవసం చేసుకుంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నూతన కన్వీనర్ గా దొడ్డి తాతారావును నియమించినప్పటి నుండి కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకుడు అజీజ్, మాజీ అధ్యక్షుడు సోయం రాజారావు తదితరుల సహకారంతో ప్రణాళికా అబద్ధంగా గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగుతున్నారు. వీరు పడిన కష్టం ఫలితంగానే మండల స్థాయి సమావేశం విజయవంతమైందని చెప్పవచ్చు. ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగం నాయకురాలు సింధు తపస్వి, టిఆర్ఎస్ వి రాష్ట్ర కన్వీనర్ ఎంఎన్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, జోగిరాజు, సీతాపతి రాజు, చింతా నాగబాబు, ఈర్ని కృష్ణ మోహన్, యువజన విభాగం నాయకుడు కాకి అనిల్, బొజ్జా బాచి, సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు, మాజీ సర్పంచులు పొడియం మురళి, కారం కన్నారావు, కోరం నాగేంద్ర, నాయకులు ఇరసవడ్ల రాము, కొంబత్తిని రాము, తోటమల్ల రవి, అంబోజి సతీష్, కుక్కడపు సాయి, ఇన్నమూరి సృజన్, మహిళా విభాగం నాయకురాళ్ళు సోయం కృష్ణ వేణి, పోలూరి సుజాత, కూర సుజాత పాల్గొన్నారు.

## ఇల్లందులో ఘనంగా ఉర్సు మహోత్సవం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. గుర్రం బగ్గీలు, ఒంటెలు, వివిధ రకాల కళాకృతులు పట్టణ ప్రజల మనసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత రెండవ నెంబర్ బస్సు నుండి ప్రారంభమైన ఈ జులుష్ పాత బస్టాండ్, జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్, సత్యనారాయణపురం గ్రామం మీదుగా హాజరత్ నాగుల్ మీరా మౌలాచాన్ దర్గాకు చేరుకుంది. మార్గమధ్యంలో ఇండ్ల నుండి బయటకు వచ్చిన భక్తులు నాగుల్ మీరా నిమిషాలకు నమస్కరిస్తూ కొబ్బరికాయలు కొట్టారు. ఆమ్ బజార్ లోని రావుస్ హాస్పిటల్ యజమాని డాక్టర్ రవి ఆధ్వర్యంలో మంచినీళ్లు, అదేవిధంగా వైష్ణవి మిల్క్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఖవాలి పాటలు,మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, కేరళ నుండి వచ్చిన వాయిద్య కారుల కీర్తనలు, నృత్యాలతో జులుష్ మార్మోగిపోయింది. అయ్యప్ప మాలాధారణలో ఉండి దేవతమూర్తులను కావడిలో పెట్టి మోస్తున్న దృశ్యాలను చూసి పలువురు భక్తులు మాలదారణలో ఉన్న స్వాముల కాళ్ళను కడిగి అయ్యప్ప స్వామి ఎడ వారికి ఉన్న భక్తిని చాటుకున్నారు.

### జులుస్ లో పాల్గొన్న మడత వెంకట్ గౌడ్,డాక్టర్ రవి

హజరత్ నాగుల్ మీరా మౌలాచాన్ దర్గా ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ జులుష్ లో మాజీ మున్సిపల్ వైస్ మడత వెంకట్ గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాలినడకన జులూస్లో భక్త జనంతో పాటు సత్యనారాయణపురం దర్గా వద్దకు చేరుకున్నారు. దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ వీరిరువురికి ప్రసాదాలు అందజేసి దీవించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి తాను నిర్వహిస్తున్న రావు హాస్పిటల్ వద్ద భక్తులకు వాటర్ బాటిల్స్ అందజేసి దాహాన్ని తీర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా దర్గా ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉర్సు కార్యక్రమాల్లో వేలాది మంది ప్రజలు పాల్గొనడం జరుగుతున్నదని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించి భక్తుల మనసుల్లో గూడు కట్టుకుపోతున్నారని అన్నారు. జులుస్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనల జరగకుండా ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం నియోజకవర్గంలో నేడు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాప కార్యక్రమాలలో హాజరుకానున్నారు.



## రిటైర్డ్ టీచర్‌ను సన్మానించిన ఇల్లందు పద్మశాలి నేతలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక సింగరేణి హై స్కూల్ టీచర్ గా పనిచేసి రిటైర్ అయిన గోనె లక్ష్మీనారాయణ ను ఆయన బంధువులు, పద్మశాలి సంఘం ఇల్లందు పట్టణ నాయకులు జి ఆర్ బాబు, ఆడెపు శివ నారాయణ, విశ్వనాథం,చిట్యాల సోమయ్య తదితరులు ఘనంగా సన్మానించారు. సింగరేణి స్కూల్ టీచర్ గా 40 సంవత్సరాలు పనిచేసి విద్యార్థులను ఎందరినో ప్రయోజకులను చేసిన లక్ష్మీనారాయణ ను పద్మశాలి సంఘం నేతలు పూలమాలతో సత్కరించి వారి శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. శనివారం టీఎస్ యుటిఎఫ్ 11వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి ఆధ్వర్యంలో తమ్ముడు నిర్వహించారు. అనంతరం టేకులపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మాన్సింగ్, ప్రధాన కార్యదర్శిగా ధారావత్ హరి ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతు శక్తి వంచన లేకుండా టీఎస్ యుటిఎఫ్ సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కేవీ, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆత్మ లింగేశ్వర ఆలయంలో 108 కలశాలతో శివలింగానికి అభిషేకం




**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని పాత పాల్వంచ చింతలచెరువు కట్టపై ఉన్న శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రాం గణంలో ఆదివారం 1008 కలశాలతో గోదా వరి పవిత్ర జలాలతో శివలింగానికి అభిషే కం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మచ్చ శ్రీనివాసరావు దంపతుల నేతృత్వంలో నిర్వ హించిన ఈ అభిషేక మహోత్సవానికి జాతీ య అయ్యప్ప సేవా సమితి బాధ్యులు రాజ్ దేశ్ పాండే,గొల్లగూడెం సాయి సత్యంగం సేవకులు గాజుర్ల వీరభద్రం దంపతులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన భ క్తులు తమ స్వహస్తాలతో గోదావరి జలాలను శివలింగంపై అభిషేకం చేసి తరించా రు. కాకతీయుల కాలంలో ఆవిర్భవించిన ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం రోజున సూర్యకిరణాలు శివలిం గంపై పడే అద్భుతమైన ఆలయంగా గుర్తిం పు ఉంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో ఆలయ ప్రధాన పూజారి జితేందర్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భజన నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అభిషేక కార్యక్రమానికి అయ్యప్ప సాయిబా బా, భవాని, శివ మాలధారులు హాజరయ్యారు.

## సింహ గర్జన సభకు బయలుదేరిన మాలలు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) –** హైదరాబాదులో నిర్వహిస్తున్న మాలల సింహ గర్జన బహిరంగ సభకు మండలంలోని మాల సంఘాల సభ్యులు ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వాహనాల్లో బయలుదేరారు. తరలిన వారిలో మాల సంఘ నాయకులు చల్ల పుల్లయ్య, చల్లా రమేష్, రుంజ శ్రీను, చల్లా రాంబాబు, పెంకే వెంకటేష్, చల్లా లక్ష్మణరావు, రమేష్, యదాల వెంకన్న, తదితరులు ఉన్నారు.

## జెకె సింగరేణి బ్లాక్ డైమండ్ గ్రౌండ్లో నిలిచిన మరుదొడ్ల నిర్మాణం




ఇబ్బంది పడుతున్న వాకర్స్

త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని వాకర్స్ వేడుకోలు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** జెకె సింగరేణి బ్లాక్ డైమండ్ గ్రౌండ్లో సింగరేణి యాజమాన్యం మొదలుపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణం నిలిచిపోవడంతో వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం శంకుస్థాపన చేసి పునాదులు తవ్వినప్పటికీ నెల రోజులైన అడుగు కూడా నిర్మాణం మొదలు పెట్టకపోవడంతో వాకర్సు ఆందోళన చెందుతున్నారు. ఈ గ్రౌండ్లో ఎక్కువమంది వాకర్స్ విశ్రాంతి సింగరేణి కార్మికులు వృద్ధులు బీపీ ,షుగర్ ఉన్నవాళ్లు ఉన్నారు. అర్జెంటుగా వాష్ రూమ్ కు వెళ్లాల్సిన అవసరం షుగర్ పేషంట్లకు ఉంటుందని అందరూ తెలిసిందే. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి సింగరేణి విశ్రాంతి వృద్ధ కార్మికులకు ఇబ్బంది లేకుండా చేయాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని వేడుకుంటున్నారు.సింగరేణి జెకె బ్లాక్ డైమండ్ గ్రౌండ్లో సింగరేణి జీఎం జాన్ ఆనంద్ ప్రత్యేక దృష్టి పెట్టి వాకింగ్ ట్రాక్, చుట్టూత పూల మొక్కలతో గార్డెన్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి శంకు స్థాపన సైతం చేశారు. సింగరేణి సిజియం జాన్ ఆనంద్ పదవి విరమణ సమయము ముందు గ్రౌండ్ కు వచ్చి వాకర్స్ ను పలకరించారు. వాకర్సు జాన్ ఆనంద్ పై ఎంతో అభిమానాన్ని చాటుతూ వారు చేసిన కృషిని ఎంతో అభినందిస్తూ సత్కరించారు. వారి పదవి విరమణ అనంతరం ఇల్లందు సింగరేణి జీఎం గా కృష్ణయ్య వస్తున్నారని ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని తనకంటే మంచి చేస్తారని మాజీ జీఎం జాన్ ఆనంద్ తెలిపారని ఆదివారం వాకర్స్ పేర్కొన్నారు. వాకర్స్ కు సింగరేణి ముద్దుబిడ్డలు విశ్రాంతి కార్మికులకు అందరికి ఉపయోగపడేలా కొత్త జీఎం కృష్ణయ్య త్వరితగతిన మరుగుదొడ్డిని వాషింగ్ రూమ్ ను ఏర్పాటు చేస్తారని ఆశిద్దాం. ఈ కార్యక్రమంలో సింగరేణి జెకె బ్లాక్ గ్రౌండ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దంతాల ఆనంద్, సీనియర్ వాకర్స్ కుమారి, కాకి యాదగిరి, విశ్వనాథం, రాజు, దాస్యం సురేంద్రబాబు, సతీష్ ఖండేల్వాల్,యోగా ఇన్స్ట్రక్టర్ సుధీర్ బాబు, బాబా పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనలో పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్ బొజ్జా రమేష్..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో జరిగిన మాలల సింహ గర్జన కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బొజ్జా రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు ఈ క్రమంలోనే మాలలు ఐక్యంగా ఉండి పోరాట సమితిని బలోపేతం చేయాలని జాతీయ అధ్యక్షులు చెన్నయ్య నియోజవర్గ నాయకులు బొజ్జా రమేష్ ను కోరారు ఈ దిశలోనే హైదరాబాదులో జరిగిన బహిరంగ సభ కార్యక్రమానికి కన్వీనర్ బొజ్జా రమేష్ ఆధ్వర్యంలో సుమారు 600 మంది సంఘం నాయకులు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మంగమూరిగి సీతా రాంబాబు, నక్క వినోద్, బొజ్జా గాంధీ, పాలడుగుల అబ్బులు,గుర్రం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జమతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో అబ్దుల్ హలీంకు సన్మానం



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని ఐటీసీ పేపర్ బోర్డు పరిశ్రమలో గత 36 సంవత్సరాలుగా సేవలందించి రిటైర్మెంట్ అయిన అబ్దుల్ అలీంను జమతే ఇస్లామీ హింద్ సారపాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకితభావంతో 36 సంవత్సరాలు కార్మికులుగా సేవలందించి కార్మిక అభివృద్ధితో పాటు పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడినటువంటి అలీమ్ ఎందరికో ఆదర్శప్రాయులని కొనిదారు. ముఖ్యంగా 36 సంవత్సరాల కార్మిక జీవితంలో ఐటిసి పేపర్ బోర్డులో వేతన ఒప్పందాల్లో సలహాలు సూచనలు చేస్తూ వేతన ఒప్పందంలో పాల్గొని మంచి వేతన ఒప్పందాలు జరగటానికి ముఖ్య భూమిక పోషించారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర సందేశ విభాగ సభ్యులు. జనాబ్ అబ్దుల్ బాసిత్ , దావత్ మస్జిద్ అధ్యక్షులు మహామూద్ ఖాన్,ఐటిసి పి ఎస్ పి డి కార్మిక నాయకులు కనకమేడల హరిప్రసాద్, యారం పిచ్చిరెడ్డి,గోనె రామారావు,సానికొమ్ము శంకర్ రెడ్డి, మిల్లికంటి వెంకటేశ్వర్లు, జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక సభ్యులు ఎండి ఇషాక్,జహీర్ పాషా, సైదుద్దీన్, షేక్ అబ్దుల్ సలీం ఇమ్రాన్, సిలార్, జాహుర్,హాఫీజ్,ఇబ్రహీం, కార్మికులు శ్రీను,నరేష్,రఫీక్,భాషరత్, నాగూర్ వలి,సాబీర్, సోహెల్,శేషవాలి,బాబా,అజీజ్, కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లు (బ్లాంకెట్లు) మరియు స్వెటర్స్ పంపిణీ చేయాలి

### ఎస్ ఎస్ ఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ డిమాండ్



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** చలి తీవ్రత పెరుగుతున్న దృశ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలు, కస్తూరిబా, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో, ఆశ్రమ పాఠశాలల్లో ఉంటున్నటువంటి. విద్యార్థిని, విద్యార్థులకు స్వెటర్స్ మరియు దుప్పట్లు బ్లాంకెట్లు పంపిణీ చేయాలని, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా దుర్గం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్ సిఎస్ టి బీసీ మరియు కస్తూర్బా గురుకులలో, ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చలి తీవ్రత పెరుగుతున్న తరుణంలో, ప్రతి హాస్టల్లో కిటికీలు, వెంటిలేటర్ లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్ ,బాడిశ సుహాష్,జాడి దినేష్ దుర్గం సురేందర్ గోగు సాంబశివరావు, జాడి వినయ్ దుర్గం ప్రసాద్ గోగు సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)–** ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ఆదివారం టేకులపల్లి హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో ఎస్ గీత ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అజ్మీర జగన్, పాఠశాల హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంద బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని అభివృద్ధికి సన్నాహాలు

### అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్



**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు.కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని తిరుగుతూ మరింత అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ,సౌకర్యాలు కల్పించాలి..పర్యాటకులను ఆకర్షించే విధంగా వెదురు బొంగు లతో కట్టడాలు చేయాలని కలెక్టర్ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టూరిజం, ఫారెస్ట్,కేటీపీఎస్ అధికారులు , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనక్ ప్రసాద్ ను కలిసిన కాజా గౌస్ మొయినుద్దీన్, గోచికొండ, అన్వర్

### యూనియన్ లో కీలక పదవులు ఇవ్వడం పట్ల జనక్ కు కృతజ్ఞతలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఐ ఎన్ టి యు సి లో సెంట్రల్ కార్యదర్శుల పదవులకు తమను ఎంపిక చేయడం పట్ల ఖాజా గౌస్ మనిద్దీన్, గోచికొండ సత్యనారాయణ, అన్వర్ లు రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గోదావరిఖనిలోని జనప్రసాద్ భవన్ నందు కలుసుకొని ఇల్లందులో యూనియన్ అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం జనక్ ప్రసాద్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా కష్టపడినందునే సింగరేణిలో గెలిచామని, ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో అందరూ కలిసి యూనియన్ను బలోపేతం చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని కూడా ఇల్లందు ప్రాంతంలో బలోపేతం చేసి, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందజేస్తున్న వివిధ పథకాలను ప్రచారం చేయాలని జనక్ ప్రసాద్ సూచించారు.

# బాలు నాయక్‌కు ఘన సన్మానం



**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )–** ఐఎన్టియూసి పట్టణ అధ్యక్షుడు,ఎన్ ఎం డి సి పాల్వంచ ఐ ఎం టి యూ సి ప్రధాన కార్యదర్శి బానోత్ బాలు నాయక్ ఆదివారం పాల్వంచ ఎన్ఎండిసిలో రిటైర్మెంట్ పొందిన శుభ సందర్బంగా శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి తెలుగు ఉమ్మడి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్,ఎం ఎన్ డి సి పాల్వంచ ఐ ఎన్ టి యూ సి అధ్యక్షుడు కోటేశ్వరరావు,పాల్వంచ పట్టణ ఐ ఎం టి యూ సి ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు లు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు సందర్భంగా భక్తులకు మజ్జిగను పంపిణీ చేసిన అఖిల్ సెల్ పాయింట్ ఆనంద్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రతి సంవత్సరం నాగుల్ మీరా దర్గా ఉర్సు సందర్భంగా స్థానిక అఖిల్ సెల్ పాయింట్ ఆనంద్ భక్తులకు ఆదివారం మజ్జిగను పంపిణీ చేశారు. గత పది సంవత్సరాల నుండి వేలాదిమంది ఉరుసు భక్తులకు మజ్జిగను పంపినీ చేయడం తమకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

# పాడి పశువుల పెంపకానికి చేయూత – జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) :** పాడి పశువుల పెంపకానికి మరింత చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయల జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం అనేది కొంచెం కష్టమైన పని అయినప్పటికీ దాని ద్వారా లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఒకప్పుడు పాడి రైతులు పశువులను పెంచాలంటే తెల్లవారుజామున నుంచే మేత వేయటం పాలు పితకడం వంటి చాకిరీ ఉండేదని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ మంది పాడి రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రభుత్వ పరంగా పాడి రైతులకు ఎన్నో రకాల ప్రోత్సాహాలను అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లకు, మేత పెంపకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. కొంత అవగాహన రాహిత్యంతో రైతులు వీటిని సద్వినియొగం చేసుకోలేక పోతున్నారని అన్నారు. ఏదైనా మనం సాధించాలంటే అది సొంత ఊరిలోనే సాధించేలా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో స్థలాలు, గోపాల మిత్రులు అందుబాటులో ఉంటే అక్కడ పశు వైద్యశాల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాడి రైతులకు అనేక సబ్సిడీ పథకాలను ప్రభుత్వం వర్తింపు చేస్తుందని అన్నారు. జిల్లాలో పాడి సంపదను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెప్పారు. పాడి రైతులు పశువులకు సంక్రమించే వివిధ రకాల జబ్బుల విషయంలో వెంటనే పసికట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్సలందించాలని చెప్పారు. పాడి పశువులకు ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో వాటిని మరింత విస్తరింపజేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పశు వైద్య శిబిరాల నిర్వహణతో మరింత అవగాహన కలుగుతుందని వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులు ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలోఅసోసియేట్ డీన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.పురేందర్, పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ కిషోర్, సహాయ సంచాలకులు సత్యప్రసాద్, రవీంద్రనాథ్ ఠాగూర్, యూనివర్సిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల అనుచరుడు పేరయ్యను పరామర్శించిన మాజీ జడ్పిటిసి పైడి



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** జిల్లా పరిధిలోని ప్రధాన నగరమైన ఇల్లందు పట్టణానికి చెందిన తెలంగాణరాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు ముఖ్యఅనుచరుడు,చిరకాలమిత్రుడు కనగాల పేరయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమాచారాన్ని అందుకున్న జిల్లా సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఇల్లందు లోని ఆయన నివాసానికి చేరుకొని మిత్రుడు పేరయ్యను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు అందరితో మంచి స్నేహ సంబంధాలు కలిగిన పేరయ్య అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకున్న ఆయన తోటి మిత్రులు మంత్రి తుమ్మల ముఖ్య అనుచరులు పైడి వెంకటేశ్వరరావుతో పాటు భద్రాచలం పట్టణ సీనియర్ నాయకులు రసూల్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌరిశెట్టి సత్యనారాయణ, రఘునాథ్ యాదవ్, కొప్పుల సమ్మయ్య, పాల్వంచ పట్టణానికి చెందిన పులిగొండ్ల మాధవ రావులు పాల్గొని మంత్రి తుమ్మల తో నాలుగు దశాబ్దాల పాటు కలిగి ఉన్న స్నేహబంధాన్ని స్నేహితులందరూ నెమరు వేసుకున్నారు వారి తుది శ్వాస వరకు తుమ్మల బాటలోనే నడుస్తామని అన్నారు మిత్రుడు పేరయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల యువ నాయకుడు బుల్లికొండ ప్రభాకర్, మాజీ సర్పంచ్ తాటి పోతురాజు లు ఉన్నారు.

## పెండింగ్ లెప్రసీ ఇన్సెంటివ్ ఇస్తేనే సర్వే చేస్తాం – ఆశా వర్కర్లు




**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** గతంలో రెండు సంవత్సరాలుగా చేసిన లిప్రసి సర్వేకు ఇన్సెంటు ఇవ్వకుండా మళ్లీ ఆశా వర్కర్లకు ఇంటింటికి తిప్పుతూ లిప్రసి సర్వే చేయాలని ప్రభుత్వ ఆస్పత్రి అధికారుల ఆదేశాలను నిరసిస్తూ ఇల్లందు ప్రభుత్వఆస్పత్రిలో ఆశా వర్కర్లు ఆదివారం ధర్నా నిర్వహించారు .అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా లిప్రాసి సర్వేకు ఇన్సెంటివ్ ఇవ్వకుండా మళ్ళీ ఇప్పుడు సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నారని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులకు సర్వే గతంలో చూసిన సర్వే డబ్బులు ఇచ్చేంతవరకు సర్వేను నిలిపి వేస్తామని ఆయన అన్నారు. డిసెంబర్ 4 లోపు పెండింగ్ లో ఉన్న ఏరియస్ వెంటనే చెల్లించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం పథకాల్లో ఆశా వర్కర్లను పావుల వాడుకుంటూ కనీస వేతనం అమలు చేయకపోగా సర్వేల పేరుతో ఇళ్లిళ్లు తిప్పుతూ ఆశా వర్కర్లను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈనెల 4 లోపు లిప్రసి సర్వే ఇంటెన్సువ్ ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా లీప్రసి ఇంటెన్సువ్ సర్వేను నిలుపుదల చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు అంతంత మాత్రమే అందుతున్న వేతనంతో అర్ధాకలి తో జీవిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఇన్సెంటివ్ డబ్బులు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమాదేవి,రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రుగొండలో మోస్తారు వర్షం ఆందోళనలో రైతులు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షం కురుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటకల్లాలో ఉన్న వరి ధాన్యాన్ని తడవకుండా పట్టాలతో రైతులకు కప్పుకున్నారు వాతావరణంలో వచ్చిన మార్పులు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ముఖ్యంగా ప్రతి వరి రైతులు వాన వల్ల పంట నష్టపోవాల్సి వస్తుందని భయపడుతున్నారు. మరో రెండు రోజులు పాటు వానలు



ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో రైతులు కలవర పడుతున్నారు.

# గురుకులాల పై బీఆర్ఎస్ ది కపట ప్రేమ

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

గురుకులాల పై బీ ఆర్ ఎస్ చూపిస్తుంది కపట ప్రేమ మాత్రమే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఎద్దేవా చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవనం, ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ వాంఖేడ్ మండలం ఆశ్రమ పాఠశాలలో చిన్నారి మరణించడం చాలా బాధాకరం వారి మరణం పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. గురుకులాలపై బీఆర్ఎస్ ది ధృతరాష్ట్ర ప్రేమనే. అంటే అది ముమ్మాటికి గుడ్డి ప్రేమనే తెరాస నాయకులు శవాలపై రాజకీయాలు చేస్తున్నారు గురుకుల పాఠశాల నందు ఒక విద్యార్థిని ఫుడ్ పాయిజన్ ద్వారా మరణించింది సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం జరిగింది.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే అక్కడ జరిగిన విషయంపై పర్యవేక్షణ చేస్తూ ఇంకోసారి అలాంటి తప్పు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షా న అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ వారికి అన్ని విధాలుగా తోడు ఉంటున్న ఈ ప్రభుత ్వంపై బీఆర్ఎస్ నాయకులు వారి ప్రభుత్వం కోల్పోయిన దగ్గర్నుంచి మతిస్థిమితం కోల్పో యి మాట్లాడుతున్నారు వారికి ఆనాడు చిత్తశుద్ధి ఉంటే ఈనాడు ఇలాంటి ఘటనలు జరగ కుండా ఉండేవి గతంలోని మీ పార్టీలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు గురుకులాల సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు నియమించిన కాంట్రాక్టర్లు సోమరిపోతు అధికారులు వారి నిర్లక్ష్యం ద్వారా ఈరోజు ఘటన జరిగింది దాన్ని సరిదిద్దకొని మా ప్రభుత్వ ముందుకు నడుస్తుంది ఎన్నో తప్పులు చేసిన మీ గత ప్రభుత్వం ఈరోజు తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని తెలియజేస్తున్నాను. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలు నిరుద్యోగుల బలిదానాలు చూశామనీ కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని అన్నారు. మా ప్రభుత్వంపై మా మంత్రి మండలి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేతులు ముడుచుకొని కూర్చోరని మీకు తగిన బుద్ధి చెప్పడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉన్నామని మీ వక్రబుద్ధిని మానుకొని అసలైన ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకురండి లేనియెడల బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని హెచ్చరించినారు.

# హాజరైన మున్నూరు కాపు కులస్తులు

**-డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు మహిళలు.**

**-మున్నూరు కాపులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి-**

**పారా నాగేశ్వరరావు**









**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 1)మండలంలోని మున్నూరు కాపు కులస్తు లంతా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు అన్నారు.సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన వేడుకను ఇల్లందు ఖమ్మం- ప్రధానా రహదారి పక్కన గల మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ..కాపులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.అందరం సంఘటితంగా ఉండి, ఏదైనాసాధించవచ్చునని,ఐక్యమత్యంతో మెలిగి మన హక్కులు,సమస్యల సాధన కోసం ముందుకు సాగి మున్నూరు కాపు బలోపేతానికి కృషి చే యాలని పిలుపునిచ్చారు.ఈ వన మహోత్సవ వేడుకలో చిన్న,పెద్దలు, మహిళలు డ్యాన్సులు వేసి రోజంతా సరదాగా గడిపారు. ఈ కార్యక్ర మంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు ఆకుల గాంధీ, కనీ శెట్టి నరసయ్య,పగడాల మంజుల,నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లా రావు,హనుమకొండ రమేష్,వై ప్రకాష్,తెల్ల శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గమిడి నరసింహారావు ,ముత్యాల సురేష్, కోశాధికారి నూకల శ్రీధర్ పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ఫుడ్ పాయిజన్ ఘటనపై న్యాయ విచారణ చేసి, దానికి కారణమైన వారిని తక్షణమే శిక్షించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రలావు డిమాండ్ చేశారు. వియం బంజర్ చలమాల సూర్య నారాయణ భవనంలో సిపిఎం మండల కమిటీ కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన సిపిఎం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విటల్ రావు మాట్లాడుతూ రైతు భరోసా రైతులు ఖాతాలో వెంటనే జమ చేయాలని ఖరీఫ్ సీజన్ ముగింపుకు వచ్చిన రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం హేయమైన చర్య అన్నారు. సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ అయితే రైతులకు పెట్టుబడి కి వెసులుబాటు కలుగుతుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై మొండి వైఖరి అలం బిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పంది ంచాలని, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం విద్య పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందని, విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా విద్యారంగంపై సమీక్ష నిర్వహించకుండా ప్రభుత్వం విద్య విధానాన్ని ఎలా బలోపేతం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. భోజనంలో నాణ్యతలేని కారణంగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి ఆరోగ్యం అస్తవ్యస్తమవుతుందని, తక్షణమే వాటిపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ. చిరంజీవి, కండె. సత్యం, మిట్టపల్లి నాగమణి, నల్లమల్ల అరుణ ప్రతాప్, చలమాల. నరసింహారావు, చిమట విశ్వనాథం,చిలక రామచంద్రుడు,తదితరులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడిగా సింగరేణి మండలానికి చెందిన చీమలపాడు వాసి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 2)మండల పరిధి లోని చీమలపాడు గ్రామానికి చెందిన బచ్చల వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జరిగిన ఆదివాసి మహాసభలో రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి సమస్యలపై శక్తివంతం లేకుండా పోరాడతానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి, సింగరేణి మండలం ఆదివాసి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గిద్దేవారిగూడెంలో.. ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్2) మండల పరిధిలోని గిద్దే వారి గూడెం గ్రామంలో.. శనివారం రాత్రి అయ్యప్ప స్వామి మహాపడి వేడుకను అయ్యప్ప స్వామి మాల దారులు ఘనంగా నిర్వహిం చారు.గిద్దేవారిగూడెం గ్రామానికి చెందిన కేలోతు రవి (రవి మేస్త్రి) 18వ పడిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా..గురు స్వామి మేస్త్రి రవి దంపతులను అయ్యప్ప స్వామి మాలాదారులు సన్మానించారు.ఈ సందర్భంగా బానోతు బాలు నాయక్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన.. అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం మాలాధారులను ఆధ్యాత్మిక తన్మయత్వంలో తేలి ఆడేలా చేసింది. అనంతరం అయ్యప్ప స్వామి అల్పాహార నైవేద్యాన్ని మాలాదారులు ఆరగించారు.

# వ్యవసాయ మార్కెట్లో, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం**

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో, వ్యవసాయ మార్కెట్లో కనీస ఏర్పాట్లు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం మధ్యాహ్నం వచ్చిన అకాల వర్షాలకు వైరా మార్కెట్లో ధాన్యం రైతులు ఇబ్బందులను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్లో వర్షం నీరు బయటకు వెళ్ళటానికి అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల రేకుల షెడ్స్ పైన నుంచి వచ్చే వర్షం నీరు, మార్కెట్ ఆవరణ లో నీరు ధాన్యం రాసులు క్రింది నుండి ప్రవహించి ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని వైరా వ్యవసాయ మార్కెట్లో వర్షం నీరు బయటకు వెళ్ళటానికి అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు, కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు లేవు అని అన్నారు ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు, రైతులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఘనంగా రజక వనమహోత్సవం

-వేలాదిగా తరలి వచ్చిన రజకులు,-ఐకమత్యంతో ముందుకు సాగుదాం

- ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య , జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని గుడికందుల జ్యోతి, తుపాకుల ఎలగొండ స్వామి ,పంతంగి వెంకటేశ్వర్లు







**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరం లోని గొల్లగూడెం చెరుకూరి తోటలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో రజకవన సమారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. తొలుత రజకుల ఆరాధ్యదైవం మాడెలయ్య స్వామీకి పూజలు చేశారు. అనంతరం పోరాటాయోధురాలు చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమంలో 10 వేలమంది రజకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ రజకులు సామాజికాంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. రజకుల కోసం ఖమ్మంలో భవనం ఏర్పాటు చేసుకోవాలని, దాని సంబంధించి తాను సహకరిస్తానని తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు నిధులతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని తాను అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి మాట్లాడుతూ రజకులు అంటేనే వెనకబడిన జాతీ అని అన్నారు. సమాజంలో ఎస్సీ ఎస్టీలకు ఏదైతే ప్రాధాన్యతుందో అదే ప్రాథమిక తమకి కూడా ఉందని, ఎస్సీ ఎస్టీలకు అట్రాసిటీ ఉందని, మనకు సంబంధించి ఎటువంటి చట్టాలు లేవని అన్నారు చాకలమ్మ రాలేదా అని అన్న కూడా మనం తలదించుకొని వెళ్తున్నామని అలాంటి పేర్లతో ఎందుకు పిలుస్తున్నారని అనలేకపోతున్నామని పెద్దలందరూ గమనించి ఇటీవల ఖమ్మం వచ్చిన బీసీ కమిషన్కు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఐక్యంగా ఉండాలని, సమాజంలో రజకులను వివక్షకు గాని వెలివేతగాని గురి చేస్తే అందరం సంఘట నంగా ఎదుర్కోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కునికి పుచ్చుకొని ఎప్పటికీ కూడా పోరాట స్ఫూర్తి రావడంలేదని ఆమె ముసలి తనంలో కూడా పోరాటస్ఫూర్తిని కనబరిచి ందని మనం అందరం కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మన జాతి కోసం పోరాడాలని అన్నారు. మనలో ఐక్యత లేదని కనిపిస్తుంది దయచేసి అందరం ఐక్యంగా ఉండాలని కోరారు మన వెనుకబాడు తనానికి ప్రధానమైన కారణం చదవని అందరం చదువుకోవాలని అన్నారు. చదువుకుంటేనే ఆర్థికంగా కూడా నిలవగలమని అన్నారు. రాజకీయంగా కూడా తాము వెనకబడి ఉన్నావని కుటుంబం నుంచి ప్రతి ఒక్కరు కూడా చదువుకునే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వం అందించే పథకాలను సంయోగం చేసుకొని ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం బీసీలకు గురుకుల ఏర్పాటు గురుకులాల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఇప్పటికైనా అందరూ ఐక్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజక సంఘం నాయకులు,ముదిగొండ సోసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి మాట్లాడుతూ రజకులు ఐకమత్యం తో ముందుకు సాగాలని ఆయన అన్నారు. రజక సంఘం నాయకులు ,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని రజకుటం మాతో నా కృత కుటుంబాలు వ్యాపార కుటుంబాలు ఉద్యోగ కుటుంబాలు అన్ని కూడా ఒక వేదికపై జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మనం ఇంకా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇంత భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించినందుకు నిర్వహణ కమిటీని అభినందించారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రజకుల కార్తీక వన సమారాధన గౌరవ సలహాదారులు తంగెళ్ళపల్లి శ్రీనివాస్, కమిటీ జిల్లా అధ్యక్షులు కణతాల నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంద్రాతి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పంతంగి రవికుమార్, వట్టి కోట దర్గయ్య, మణిగ కోటేశ్వరరావు, చట్టు మంగ, రేగముడి రామకృష్ణ, కొత్తపల్లి పుష్ప, కొలిపాక వెంకట్, గుడికందుల వెంకన్న, పగిళ్ల బుచ్చిబాబు, కొండపల్లి రాంబాబు, తుపాకుల మధు, సుంకేసుల వెంకటేశ్వర్లు ,నేరెళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

## రైతు పండుగ విజయవంతం పట్ల మంత్రికి పీసీసీ చీఫ్ అభినందనలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



శనివారం మహబూబ్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు పండగ సభ విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం హైదరాబాదులోని వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ లో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు తుమ్మల స్వయంగా ఏర్పాట్లు పరిశీలిస్తూ స్టాల్స్ ఏర్పాటు తో పాటు రైతాంగం కు ఆదునిక సాగు పద్ధతులు యాంత్రీకరణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని,బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పై రైతు భరోసా పై యావత్ తెలంగాణ కు స్పష్టత ఇచ్చారని ,రేవంత్ పాలనలో రైతు రాజ్యం గా మారిందని ఇలాంటి తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి గా తుమ్మల లాంటి రైతు బిడ్డ ఆదర్శ రైతు ఉండటం ఎంతో సంతోషంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.తన నివాసానికి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి తుమ్మల శాలువా కప్పి స్వాగతం పలికారు.ఇరువురు నేతలు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

## నేడు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాల్లో పర్యటించనున్న మంత్రి

-నేలకొండపల్లిలో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ

**ఖమ్మం, సూర్య బ్యూరో డిసెంబర్ -01:**



రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిసెంబర్ 2న సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 6-30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10-30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి చేరుకొని మధ్యాహ్నం 2.00 గంటల వరకు టేకులపల్లి మండలంలో పర్యటించనున్నారు.సాయంత్రం 4-30 గంటలకు నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5.00 గంటలకు కొత్త కొత్తూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి మండల లబ్దిదారులకు సి.ఎం.ఆర్ ఎఫ్. చెక్కులను అందజేస్తారు. సాయంత్రం 5-30 గంటలకు భైరవుని పల్లి, 6.00 గంటలకు రాయిగూడెం, 6-30 మంగాపురం తండా గ్రామాల్లో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 7-30 గంటలకు ఖమ్మంలోని తన నివాసానికి చేరుకుంటారు

## ఉత్సాహంగా కొనసాగిన ప్రజా పాలన విజయోత్సవ 2కె రన్...

-జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి

-సర్దార్ పటేల్ స్టేడియం నుండి జెడ్పీ సెంటర్ వరకు 2కె రన్ నిర్వహణ







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ప్రజాపాలన విజయోత్సవ 2కె రన్ నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం నుండి నిర్వహించిన 2కె రన్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు కలిసి జిల్లా పరిషత్ సెంటర్ వరకు 2కె రన్ ను ఉత్సాహంగా కొనసాగించారు.యువత, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా అవగాహన కల్పిస్తూ 2కె రన్ నిర్వహించడం జరిగిందని, నిత్యం తమ దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురి అవుతూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయని ఎల్లప్పుడూ ధృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య వ్యాయామాలు, ఆహార నియమాలు పాటించి వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, ఉద్యోగులు, క్రీడాకారులు, పోలీసు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు, పాల్గొన్నారు.

## సింగరేణి అయ్యప్పలకు మహా అన్నదానం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్2) మండలంలోని అయ్యప్ప మాలధారులకు బెల్ కంపెనీ మేనేజర్ జీ.రవి ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారేపల్లిలోని శ్రీరామ డ్కెరీ పార్మ్ లో అయ్యప్పలు భజన కార్యక్రమాలను నిర్వహించారు.అయ్యప్ప భజన, పూజా కార్యక్రమంలో బెల్ కంపెనీ మేనేజర్ జీ.రవి దంపతులు పాల్గని పూజలు చేశారు. గిద్దవారిగూడెంలో పడిపూజ గిద్దవారిగూడెంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి మహాపడి పూజ వేడకను నిర్వహించారు.కేలోత్ రవి మేస్త్రీ స్వామి 18వ పడి పూజలోకి అడుగుపెతున్న సందర్బంగా మహాపడి పూజను జరిపారు.స్వాములు పేటతూల్లి ఆడారు.ఈసందర్బంగా గురుస్వాములను సన్మానించారు. మాలధారులకు అల్పహార న్కెవేధ్యాన్ని అందజేసారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు కేసగాని బాలకృష్ణ, గొడుగు శ్రీను,బానోత్ బాలు,బోళ్ల కొమరయ్య,జంగ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో హైదరాబాద్‌కు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రిజర్వేషన్లలో మాలలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ హైదరాబాదులో ఏర్పాటు చేసిన హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమానికి మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు హాజరయ్యారు. మాలల ఉనికి కి మద్దతు తెలపడానికి తమ సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటు చేసుకొని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, కొండా ప్రభుదాసు, పాలకుర్తి రాజు, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి ప్రభాకర్, పిల్లి పుల్లయ్య, పాలకుర్తి కుమార్, తాళ్ల నాగేంద్ర, నక్క రవిబాబు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి

## -యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యం

## -ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ











**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ & లేప్రసీ) డా. డి. రామరావు మాట్లాడుతూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయిం చుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ డా. జయ కుమార్ మాట్లాడుతూ, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించు కోవాలని తెలియజేశారు. అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్పా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థలకు అవార్డు లు ప్రధానం చేశారు. ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ లో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్పా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిర్వహించే ప్రజా పాలన దినోత్సవంను విజయవంతం చేయండి

## - కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)-**
నేడు నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవ దినోత్సవంను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం పిలుపునిచ్చారు. ఆదివారం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోమవారం మండల కేంద్రంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా సొసైటీ కార్యాలయం పక్కన జరిగే ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక



నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని, కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, నవాతి శ్రీను, తోలేం అర్జున్, బోడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనకు భారీగా తరలినమాల మహానాడు శ్రేణులు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్ )**



హైదరాబాదు మహానగరంలో తలపెట్టినటువంటి మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు శ్రేణులు ఆదివారం భారీ స్థాయిలో బస్సులు ద్వారా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హైదరాబాదు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి మాలల ఐక్యత ఆత్మగౌరవ భారీ బహిరంగ సభకు వెళుతున్నటువంటి బస్సులను మాల మహానాడు రాష్ట్ర నేతలు దామల్ల సత్యనారాయణ మోటపోతుల బాబురావులు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో తలపెట్టిన సింహ గర్జనకు వివిధ గ్రామాల నుండి మండలాల నుండి నియోజకవర్గాల నుండి జిల్లా సెంటర్ల నుంచి వివిధ వార్డుల నుండి తరలివచ్చినటువంటి మాల జాతి ముద్దుబిడ్డలకు వారు కృతజ్ఞతలు చెప్పారు. సభ జయప్రదం కోసం కృషిచేసి తరలివచ్చినటువంటి తమ కుల బంధువులకు స్నేహితులకు మిత్రులకు మాల జాతి ముద్దుబిడ్డలకు వారు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు మరియు వివిధ ప్రాంతాల మాల జాతి ముద్దుబిడ్డలు పాల్గొన్నారు.

# ఇల్లందు కమ్మ సంఘ అధ్యక్షులుగా రవీందర్‌నాథ్ ఎన్నిక

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**




ఇల్లందు కమ్మ మహాజన సంఘం అధ్యక్షులుగా ఉప్పుగండ్ల రవీందర్ నాథ్ ను ఏకగ్రీవంగా అనుకున్నారు. ఆదివారం ఇల్లందులో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీం దర్‌నాథ్ మాట్లాడుతూ తనపై నమ్మ కంతో ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి సంఘ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు. సంఘ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా ఆళ్ల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా కొమ్మినేని రమేష్, కోశాధికారిగా జవ్వాజి వేణు ప్రసాద్, సహాయ కార్యదర్శిగా గుజర్లపూడి రాంబాబు, ప్రచార కార్యదర్శిగా దుద్దుకూరి సుమంతులు ఉన్నారు. గౌరవ అధ్యక్షుడిగా చాగంటి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నామ సుధాకర్, మాదినేని శ్రీనివాస్, నేలవెల్లి నరసింహారావు, అడ్వకేట్ నాగండ్ల మల్లికార్జున్, నూతలపాటి వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు.

# మానవత్వం చాటుకున్న సీఐ సురేష్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-**
ఇల్లందు ,కొత్తగూడెం జాతీయ రహదారిలోని టేకులపల్లి మండలంలో గల గోల్యా తండా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మానవత్వం చాటుకున్న టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్ఐ. శ్రీకాంత్ లు ఉదాంతం. టేకులపల్లి పోలీసులు ఆదివారం సాయంత్రం వాహనంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఇల్లందువైపు నుండి కొత్తగూడెం వైపు వస్తున్న ఎడ్ల బండిని వెనక నుండి మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తి ఢీకొనడంతో ,బలమైన గాయాలు కావడంతో ,పెట్రోలింగ్ చేస్తున్న సీఐ. తాటి పాముల. సురేష్, బోడు ఎస్ఐ శ్రీకాంత్‌లు గమనించి,108 కు సమాచారం అందించి కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు వ్యక్తిని తరలించి మానవత్వం చాటుకున్నట్లు టేకులపల్లి మండలంలోని గోల్యా తండ గ్రామస్తులు తెలిపారు. గాయపడ్డ వ్యక్తి కొత్తగూడెం పట్టణంలోని బూడిద గడ్డకు చెందిన ఎండి షఫీ, మిషిన్ భగీరథ లో పనిచేస్తున్నాడని తెలిపారు.

# నేడు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -మధిర లోని రెడ్డి గార్డెన్స్ లో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి

## -ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (డిసెంబర్ 2న) మధిరలోని రెడ్డి రెడ్డి గార్డెన్స్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అకాల వర్షానికి అత్తలా కుతలం

**– తుఫాన్‌తో రైతుల్లో తీవ్ర ఆందోళన.**

**– పంటను కాపాడుకోవడానికి రైతన్నలకు తీవ్ర ఇబ్బందులు**

**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–**





ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసిన వరి పంట కోత దశకు చేరుకున్న సమయంలో తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షంతో రైతులు తీవ్రఆందోళనకు గురవుతున్నారు.తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ తీరాలను తుఫాను భయపెడుతు ఉంటే పినపాక నియోజ కవర్గంలో పంటలు వేసుకున్న రైతులు, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఈ తుఫానుకు భయపడుతున్నారు. ఈ వారం ఎలా గడు స్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో పినపాక మండల వ్యాప్త ంగా చిరుజల్లులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరుగా వర్షం పడుతోంది. దీంతో వరి, పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో ఇప్పటికే కొన్ని చోట్ల వరిచేలు నేలకొరిగింది. కోత మిషన్లు సైతం అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. కోతలు పూర్తయిన చోట పంటలు ఆరబెట్టుకొని పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యాన్ని కుప్పలుగా పోసి టార్పా లిన్లు కప్పుతున్నారు. కొన్నిచోట్ల ఇంకా కొనుగోలు కేంద్రాలకు తరలించకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. మరోవైపు పత్తి పంట సైతం దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.టార్పాలిన్లు కప్పినా రంగు మారతాయనే ఉద్దేశంతో రోడ్డుపై ధాన్యం ఆరబెడు తున్నారు.తుఫాన్ ఫెంగల్ ప్రభా వం తెలంగాణపై ఉండదని అక్కడ క్కడ.. కొన్ని చోట్ల మోస్తరు వానలు పడే సూచ నలు మాత్రమే ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసిన అన్నదాతలు మాత్రం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కోతలు ముగించుకొని తేమశాతం కోసం రహదారులు, కల్లాలలో ధాన్యం రాశు లను అరబెట్టుకొన్నారు. గిట్టుబాటు ధరలకు ధాన్య మును విక్రయించుకొని లబ్ధి పొందుదామని అన్నదాతలు ఆనంద పడుతున్న సమయంలో ఈ తుఫాన్ రైతులను కలవరపెడుతుంది. ప్రతిఏటా పంట దిగుబడి వచ్చే సమయంలో తుఫాన్లు సంభవించడం వలన పంటల పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వంపై గ్యారంటీలు అమలయ్యేంత వరకు పోరాటం

## –ప్రజాసమస్యల పరిష్కార ఏజెండాగా మహాసభలు..


**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి డిసెంబర్2)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీల హామీలను అమలయ్యేంతవరకు పోరాటం ఆగదని సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు.ఆదివారం సింగరేణి గ్రామంలో రేగళ్ల మంగయ్య ఆధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ..అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ ప్రజలకు అనేక హామీలిచ్చిందని, వాటి అమలులో నిబంధనలంటూ లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ఎత్తుగడులు వేస్తున్నారని విమర్శించారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ అని దానిని కుటుంబానికి రూ.2లక్షలు చేసిందని, రైతు భరోసా రూ.15 పెంచినా రెండు పంటకాలాలు అవుతున్నా పైకం జాడలేదన్నారు.మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇండ్లు ప్రకటనలకే పరిమితం అయిందన్నారు.సింగరేణి మండలానికి సాగునీటి వసతికి సీతారామ ప్రాజెక్టు తోపాటు అంతర్గత వనరుల్కైన బుగ్గవాగు, కోటిలింగాల,నాగరాజు కట్టు,పులివాగు ద్వారా నీళ్లు అందించవచ్చాన్నారు.ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.అధిక జనాభ, ఎక్కువ విస్తీర్ణం గల సింగరేణి మండలంలో ప్రజలకు వైద్యం అందుబాటులో లేదన్నారు.సింగరేణి పీహెచ్‌సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చాలన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని వదిలి కార్పొరేట్ సేవలో తరిస్తుందన్నారు. అవినీతిపరుడ్కైన ఆదాని కాపాడటానికి అంతర్జాతీయంగా లాబీ చేస్తుందని విమర్శించారు.దేశంలో సీపీఐ(ఎం) స్పష్టమైన రాజకీయ విధానంతో ముందుకు పోతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ఏజెండాగా శాఖ నుండి జాతీయ మహాసభలు నిర్వహిస్తుందన్నారు.ఈనెల 11న వైరా డివిజన్ మహాసభ కొణిజర్ల మండల సింగరాయపాలెంలో నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు,గుర్రం వెంకటేశ్వర్లు, బానోత్ బన్సీలాల్, యనమగండ్ల రవి, సూరబాక ధనమ్మ,కే.ఉమావతి, పోతర్ల నాగయ్య, ముండ్ల ఏకాంబరం,భూక్యా లక్ష్మన్, కల్తి రామచంద్రయ్య,కేసగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జన సభకు తరలిన మాల సోదరులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో డిసెంబర్ 1న జరిగే మాలల ఆత్మగౌరవ మాలల సింహ గర్జన సభకు పెనుబల్లి మండలం నుండి మాల మహానాడు నాయకులు, మాల సోదరులు భారీగా తరలి వెళ్లారు. పెనుబల్లి, వీఎంబంజర్, కుప్పెన కుంట్ల పెనుబల్లి మండలం నుండి సుమారు 40 బస్సులలో మాల సోదరులు మాలల సింహ గర్జనకు బయలుదేరారు. మాలల ఐక్యత, మాల సమాజ సత్తాచాటి మాలల ఐక్యతను ప్రభుత్వాలకు సాటి చెప్పే విధంగా మాల సింహ గర్జన సభను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. మాలల సింహ గర్జన సభకు భారీగా తరలి విజయవంతం చేసి మాలల సత్తా నిరూపించాలని కోరారు. ప్రతి మాల సోదరుడు ముందుండి మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు పివి రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆదిశగా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగి మాలల ఐక్యతను సాటి చెప్పాలని పెనుబల్లి మండల మాల మహానాడు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# పండితాపురంలో ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం

**కామేపల్లి సూర్యా మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్టతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి మరియు దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా జరగాలని, కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




ఈనెల సత్తుపల్లిలో 14 ,15 తేదీలలో జరిగే జిల్లా ఆరవ విద్యా మహాసభలను అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీవీఎం పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు ఏ.వినోదరావు అధ్యక్షతన జరిగిన మండల పదకొండవ మహాసభనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈకుబేర్ లో పెండింగులో ఉంచిన బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ ,పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని ఇందుకు ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతిబంధకంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి,పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు నిరంతరం ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. 317 జి.ఓ వల్ల ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇంకా కాలయాపన తగదని ప్రభుత్వానికి సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, ఉన్న బడులను అభివృద్ధి చేయాలి.నూతన బడులు అవసరం లేదని ప్రభుత్వానికి సూచించారు. వివిధ రకాల గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టుకు తగ్గ మినిమం బేసిక్ పే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రెండవ పిఆర్సీ నివేదిక తెప్పించుకొని మెరుగైన ఫిట్మెంట్ తో అమలు చేయాలని, పెండింగులో ఉన్న నాలుగు డిఏలను విడుదల చేయాలని, ఐదు వేల ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ లో తీర్మానించారు. ఈ సభలో జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండల ఇంచార్జి మరియు జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ జిల్లా నూతన అధ్యక్షుడుగా..బచ్చల వెంకటేశ్వర్లు

–ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తాం.

–ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తాం.. హక్కుల సాధనే మా ధ్యేయం.




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 2) సింగరేణి మండలం తుడు దెబ్బ సభకు భారీగా తరలి వెళ్ళిన ఆదివాసీ నాయకులు. ఉమ్మడి జిల్లా,ఉర్దూ భవనంలో నిన్న నిర్వహించిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహాసభకు పెద్ద ఎత్తున విచ్చేసిన నాయకులు..ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తాం.. హక్కుల సాధనే మా ధ్యేయం.సభ అనంతరం డోలు, వాయిద్యాలతో,నృత్యాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆదివాసీ ఐక్యతను చాటారు.అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ శ్రీ బుర్స పోచయ్య అధ్యక్షతన ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడుగా బచ్చల వెంకటేశ్వర్లుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య తుడుం దెబ్బ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ..మా ఊళ్లో మా రాజ్యం కోసం అవ నరులైన ఆదివాసి ముద్దు బిడ్డలు బిర్స ముండా,కొమురం భీం,సమ్మక్క సారక్క,దండం దొర,మల్లు దొర,ఎర్ర కొండలలి ఎంతోమంది అమరుల యొక్క స్ఫూర్తి తోటి తుడుందెబ్బ పోరాటాలు చేస్తున్నది.ఆదివాసి సమాజం కోసం, ఆదివాసి హక్కుల కోసం,ఆదివాసులకు రావాల్సిన హక్కులు, ఆదివాసి ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, తుడుం దెబ్బ ఆవిర్భవించి నేటికీ30 సంవత్సరాలు అవుతోంది అని వారు అన్నారు..అదేవిధంగా 29 శాఖలలో ఉద్యోగాలు ఆదివాసీలకు ఇవ్వాలని ఆదివాసి మహిళలపై జరుగుతున్న అకృత్యాలను నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపక పోవడం సిగ్గు చేటు అన్నారు.వనరుల దోపిడీకి జరుగుతున్న ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేసి కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కూడా అమలు చేయకుండా చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది.ఐటిడిఎలు నిర్వీర్యం చేసిన పాలకులపై ఆదివాసీలు పోరాటాలు ఉధృతం చేసి హక్కులు, చట్టాలను అమలు చేసే దిశగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మరో పోరాటానికి ఉద్యమం బలోపేతం చేసి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు ఆదివాసీలందరు ఏకం కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు,జిల్లాల నాయకులు,యువకులు,పెద్దలు,9 తెగలకు చెందిన ఆదివాసీ సంఘాల నాయకులు కల్తి రాంప్రసాద్ ఈసాల సంభాస్కర్, ఈశాల రాంబాబు ఈసాల వెంకన్న, పాల్గొన్నారు.

# ఆర్టీసీలో వనభోజనాలు

**– ఆటపాటలతో అలరించిన ఆర్టీసీ ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబాలు**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి డిపోలో ఆదివారం ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో వనభోజనాల కార్యక్రమం ఉల్లాస ంగా ఉత్సాహంగా సాగింది. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదే శానుసారం కార్తీకమాసం సందర్భ ంగా కార్మికులు ఆటవిడుపు కోసం ఉద్యోగుల పాటు వారి సతీమణి లను సైతం వనభోజనాల కార్యక్రమాలు పాల్గొని విధంగా ప్రోత్సహించడం తో సోమవారము సత్తుపల్లి డిపోలో సందడి సందడిగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం సాగింది. మహిళలకు, పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు లెమన్ స్పూన్, బెలూన్ ఫిల్లింగ్, కుర్చీ ఆట లు ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు బహూకరించారు. అదేవిధంగా పురుషులకు కబడ్డీ, రన్నింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు బహూకరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై విధులలో బిజీగా ఉండే కార్మికుల ఆటవిడుపు కోసం వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్మికులందరూ చాలా సంతోషకరంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటల పోటీలలో పాల్గొని వనభోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు

**–యాసంగి సాగులో ఎరువులు, విత్తనాల యాజమాన్య పద్ధతులు**

**–దుక్కి, పొలంలో తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే తగ్గనున్న దిగుబడులు**

**–ప్రారంభ దశలో వేసే ఎరువులతో పంటలకు చీడపీడలు దూరం**

**–సూచనలు చేస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

వానకాలం పంటలు దాదాపుగా రైతుల చేతికందాయి. వానకాలం వరికోసిన రైతులు నారుమడులు దున్ని మొలక అలికేందుకు సన్నద్ధమవ ుతున్నారు. కొందరు రైతులు ఇప్పటికే నారుమడులు సిద్ధంచేసి నార్లు పోశారు. యాసంగిలో వరిపంటనే కాకుండా మొక్కజొన్న, వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలను ఎక్కువగా సాగు చేస్తారు. ఈ పంటలు వేసే ముందు భూసారాన్ని బట్టి దున్నిన పొలంలో, దుక్కిలో సరైన ఎరువులు, సేంద్రియ ఎరువులను వాడితేనే పంటల దిగుబడి అధికంగా ఉంటుంది. ఈ సమయంలో నిర్లక్ష్యం చేసి దున్ని నాట్లు వేయడం, దుక్కిలో విత్తనాలు నాటడంతో పంటలు జీవం లేకుండా ఉండి దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుందని తిరుమలాయపాలెం మండలం వ్యవసాయాధికారి సీతారామరెడ్డి సూచిస్తున్నారు. యాసంగిలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటల సాగులో ఎరువులు, విత్తనాల యాజమాన్య పద్ధతులు, చీడపీడలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు.

**వరిలో విత్తనాలు, ఎరువుల యాజమాన్య పద్ధతులు**

వరి పంటలో ఎక్కువ ప్రభావం చూపేది భూమిలో జింకులోపం. జింకులోపంతో వరిపంటకు కైరా అనే రోగం వస్తుంది. వరి సాగు చేయబోయే భూమిలో జింకు సమపాళ్లలో ఉంటే పంట ఎదుగుదలకు, అధిక దిగుబడులు వచ్చేందుకు దోహదపడుతుంది. జింకులోపం ఉంటే దున్నిన ఆఖరి దుక్కిలో ఎకరానికి 15 నుంచి 20 కిలోల జింకుసల్ఫేట్‌ను విత్తుకోవాలి. ఒకవేళ పంట సాగు చేశాక జింకులోపం పంటపై కనిపిస్తే వెంటనే 100గ్రాముల చిలేటెడ్ జింకు ద్రావణాన్ని ఎకరం పంటపై పిచికారీ చేయాలి. భూసార పరీక్ష చేయించుకొని జింకు లోపాన్ని ముందస్తుగా గుర్తిస్తే వరి పంట దుక్కిలోనే జింకులోపాన్ని సరిచేసుకునే అవకాశం ఉంటుంది.

**మొక్కజొన్న సాగులో ఎరువుల వాడకం**

యాసంగి సీజన్‌లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న పంట సాగు చేసేందుకు ఆసక్తి కనబరుస్తారు. మొక్కజొన్న పంట సాగుచేసే భూమిలో కూడా జింకులోపం ప్రభావం ఎంతో ఉంటుంది. జింకులోపం ఉన్న మొక్కజొన్న పంట ఎదుగుదల ఆగిపోయి, ఆకులు తెలుపురంగుకు మారి, గింజల నాణ్యత తగ్గే ప్రమాదం ఉంది. జింకులోపం ఉన్న భూమిలో విత్తనాలు నాటేముందు 15నుంచి 20కిలోల జింక్ సల్ఫేట్‌ను భూమిలో చల్లి కలియదున్నాలి. పంట వేసిన తర్వాత జింకులోప లక్షణాలు కనిపిస్తే ఎకరానికి 200గ్రాముల చిలేటెడ్ జింక్‌ను పంటపై పిచికారీ చేయాలి. కలుపు నివారణ కోసం పంట వేసిన 48గంటల్లోపు అట్రజిన్ మందును, 15రోజుల అనంతరం టెంబో(ట్రయాన్–ఆట్రజిన్(లాడస్)ను పిచికారీ చేయాలి. మొక్కజొన్నకు ఆశించే కత్తెర పురుగు నివారణకు పంట వేసిన 1నుంచి 10రోజుల్లోపు ఎకరానికి 10నుంచి 15 లింగాకర్షక బుట్టలు అమర్చుకోవాలి. కత్తెర పురుగుల ఉధృతిని బట్టి 15నుంచి 25రోజుల లోపు క్లోరాట్రినిలిప్రోల్ 80మి.లీ.ల మందును లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలి.

**పొద్దుతిరుగుడు సాగులో ఎరువుల యాజమాన్యం..**

యాసంగిలో కొందరు రైతులు పొద్దుతిరుగుడు పంట సాగు చేసేందుకు ఇష్టపడతారు. పొద్దుతిరుగుడులో కేబీహెచ్‌బీ 4478, డీఆర్‌సీహెచ్1 అనే విత్తన రకాలు మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం ఉంది. పంటలో గింజలు ఏర్పడటానికి, ఎక్కువ గింజలు రావడానికి బోరాన్ ఎంతో ఉపయోగపడుతుంది. గింజల్లో నూనెశాతం పెంచడానికి సల్ఫర్ దోహదపడుతుంది. పంట వేసే ముందు దుక్కిని సిద్ధం చేస్తున్న సమయంలో సల్ఫర్ సింగిల్ సూపర్‌పాస్ఫేటు లేదా మెగ్నీషియం సల్ఫేట్ రూపంలో దుక్కిలో పైపాటుగా వేస్తే గింజలు నాణ్యతగా ఎక్కువగా నూనెశాతంతో కాసే అవకాశం ఉంది. విత్తనాలు వేసేటప్పుడు ఎకరాకు 30కిలోల యూరియా, విత్తనం వేశాక 30రోజుల అనంతరం 20కిలోల యూరియా, 50రోజుల తర్వాత 30కిలోల యూరియా పంటకు వేయాలి. విత్తనాలు వేసిన 48గంటల్లోపు 'పెండిమిథిలిన్' అనే మందును దుక్కిలో పిచికారీ చేయాలి. అలాగే పూత దశలో బోరాన్‌ను ఒక లీటరులో ఇక గ్రాము వేసి పంటపై పిచికారీ చేసుకుంటే పువ్వులకు ఎక్కువ గింజలు వస్తాయి.

**వేరుశనగ పంట సాగులో జాగ్రత్తలు..**

వేరుశనగ పంట యాసంగిలో మంచి దిగుబడులు ఇస్తుంది. ఎకరానికి 75నుంచి 80కిలోలు విత్తుకోవాలి. ఎకరానికి సరిపోయే విత్తనాల్లో 200గ్రాముల రైజోబియం కల్చర్ మందును కలిపి విత్తనశుద్ధి చేస్తే మంచి దిగుబడులు వస్తాయి. విత్తనాలు వేసే ముందు 100కిలోల సూపర్‌పాస్ఫేటు, 30కిలోల పొటాష్, 18కిలోల యూరియాను కలిపి ఎకరం దుక్కిలో చల్లాలి. దిగుబడిలో జిప్సం అనేది ఎక్కువ ప్రభావం చూపుతుంది. జిప్సం ద్వారా వేరుశనగ కాయల నాణ్యతతో పాటు సైజు ఎక్కువగా పెరిగి ఎక్కువ దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. జిప్సంలో ఉంటే సల్ఫర్ అనేది గింజల్లో నూనెశాతాన్ని పెంచుతుంది. కాబట్టి వేరుశనగ పంట వేసిన తర్వాత ఊడలు దిగే సమయంలో ఎకరానికి 200నుంచి 250కిలోల జిప్సం పంటలో విత్తుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. పంట పూర్తయ్యే వరకు కనీసం 8నుంచి 10తడుల నీటిని అందజేయాలి. తుంపరసేద్యం చేస్తే తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు పొందవచ్చు.

**ఎరువులు, విత్తనాల యాజమాన్యంతోనే మంచి దిగుబడులు**

యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేసే పంటలపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలి. చలి, వేడి పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి విత్తనాల ఎంపిక నుంచి విత్తనశుద్ధి, దుక్కులు సిద్ధం చేసుకోవడం, విత్తనాలను క్రమ పద్ధతిలో విత్తుకోవడం, కలుపు నియంత్రణ, ఎరువుల వాడకం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై రైతులు ప్రత్యేక దృష్టిసారించాలి. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పంట దిగుబడులు పడిపోయే ప్రమాదం ఉంది. దీర్ఘకాలిక విత్తన రకాలు కాకుండా స్వల్పకాలిక విత్తనాలను ఎంచుకొని నీటి ఎద్దడి ఏర్పడకముందే పంటలు చేతికందేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి. తిరుమలాయపాలెం వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి

# ఎయిడ్స్ వ్యాధిపై అపోహలు తొలగించాలి - డాక్టర్ కిరణ్

## - ఎయిడ్స్ వ్యాధి అవగాహన పై ర్యాలీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్గి ఉండాలని ఎయిడ్స్ పై అపోహలు తొలగించాలని లంకసాగర్ పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్ సూచించారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పెనుబల్లి మండలం లో జడ్పీహెచ్ స్కూల్ నుండి వివిం బంజర్ రింగ్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఎయిడ్స్ దినోత్సవం గురించి అవగాహన, మానవ హారం చేస్తూ.. ఆదివారం ఉదయం ఎయిడ్స్ వ్యాదిపై అపోహలు, జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాది పై అవగాహన కలిగి ఉండి దానిపై ఉన్న అపోహలు తొలిగించు కోవాలి అని అన్నారు. హెచ్ఐవి పట్ల జాగ్రత్తలు తప్పక పాటించాలని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి అలైంగిక సంభందంతో రక్త మార్పిడి వలన వస్తుందని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హెచ్ఐవి సోకినా తగు జాగ్రత్తలతో సాధారణ జీవితం గడపవచ్చని అన్నారు. పెనుబల్లి మండలం లో రింగ్ సెంటర్లోని ఆటో, ట్రక్ డ్రైవర్స్ కుఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లంకసాగర్ పీహెచ్ సి సిబ్బంది హెచ్ ఈఓ శ్రీనివాస్, పిహెచ్ఎన్ సుగుణ దేవి, కమ్యూనిటీ హెల్త్ అధికారి, ఆరోగ్య పరివేక్షకులు బి. నాగేశ్వరావు, ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీహెచ్ఏ కరీముల్లా, రవి, ఏఎన్ఎంలు మంగతయారు, నాగమణి, బేగం, రాణి, కృష్ణ కుమారి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిసెంబర్ 1 సందర్భంగా స్థానిక ఎస్వీ అకాడమీ ప్రజా విజ్ఞానికేతన్ నందు కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వి.అనుష మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని చేదిస్తాం ఎయిడ్స్ అరికడదాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు .విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు 8,9,10 తరగతిలో విద్యార్థులకు ఎయిడ్స్ బారిన పడకుండా అవగాహన ఏర్పాటు చేసి సమాచారం అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ డైరెక్టర్లు మిరియాల శ్యాంప్రసాద్, ఎర్రబోలు నాగేశ్వరరావు,సొసైటీ సభ్యులు కనకవల్లి రమ్య, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు

## - విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...




ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా అన్ని రకాల పాఠశాలలలో పెనుబల్లి మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పునర్వాదక ఇంధన వనరులు అరే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వ్యాసరచన పోటీలలో పాఠశాలల నుండి 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలలో తెలుగు మీడియం విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో అడవిమల్లెల ఈజీఎస్ జె. మేఘన, జడ్పీహెచ్ వియ్యం బంజర్ నుండి పి. అఖిల్, అడవి మల్లెల భవ్యశ్రీ లు, ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో అరుణోదయ స్కూల్ విద్యార్థి డి. దేవ శ్రీ గౌడ్,మోడల్ స్కూల్ ఎస్. జయ శ్రీ, లక్ష్య టాలెంట్ స్కూల్ టి. విజ్ఞత లు విజేతగా నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వివి రామారావు, వనమా నాగేశ్వరరావు, మణిరాం, వీరస్వామి, రామారావు, బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జనసభకు భారీగా తరలిన మాలలు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్ ):

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా భవిష్యత్తు కార్యచరణకై ఆదివారం సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే సింహగర్జన భారీ బహిరంగ సభకు బోనకల్ మండల మాల మహానాడు అధ్యక్షులు మర్సకట్ల సంజీవరావు, ప్రధాన కార్యదర్శి కటికల శ్యామ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మాల సోదర, సోదరీమణులు 8 బస్సులలో పెద్ద ఎత్తున హలో మాల...ఛలో హైదరాబాద్ నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ సింహగర్జన భారీ బహిరంగ సభతో మాలల్లో ఐక్యత వచ్చిందన్నారు. ముందు తరం పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన బుర్రి విజయ్ కుమార్‌కు టి.జీ. ఓ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)



:40 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వం లలో సర్వీస్ చేసి ట్రెజరీ డిపార్ట్మెంట్ నందు 28 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి అంచలంచెలుగా పదోన్నతులు పొంది ఉద్యోగ విరమణ చేసిన బుర్రి విజయ్ కుమార్ ఏ .టి. ఓ డి.టి. ఓ కు సన్మాన కార్యక్రమం ఖమ్మం లోని టి.టి.డి. సి భవనం ఖమ్మం నందు జరిగింది.. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు టి.జీ.ఈ జే. ఏ.సి ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మోదుగు వేలాద్రి టీజీవో జిల్లా కార్యదర్శి ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్వీఎస్ నరసింహ మహబూబాద్ డిటిఓ వెంటపల్లి సత్యనారాయణ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర రావు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ క్లాస్ ఫోర్త్ సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ పెన్షనర్స్ సంఘ నాయకులు జనార్దన్ రావు ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ టీఎన్జీవో జిల్లా నాయకులు గుంటపల్లి శ్రీనివాసరావు తాళ్లూరి శ్రీకాంత్ టీజీవో మాజీ అధ్యక్షులు ఎస్.కే ఖాజా మియా టి.జీ. ఓ జిల్లా ట్రెజరర్ షేక్ ప్రసాద్ టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ బట్టు వెంకన్న సుధారాణి శారద మంజుల నాగేంద్ర కుమారి సంధ్యారాణి పద్మావతి పద్మ జ్యోతి వెంకటరమణ నూర్జహాన్ బేగం మాధవి కామ సంధ్యారాణి టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బానోత్ దస్రు శ్రీనివాసరావు ట్రెజరీ గెజిటెడ్ జిల్లా కార్యదర్శి మోదుగు వెంకటేశ్వరరావు ట్రెజరర్ సాగర్. వైరా డివిజనల్ ఏటీవో ప్రసన్నకుమార్ ఎల్లయ్య జ్యోతి స్వామి నరేష్ మధిర ఎస్ టి ఓ వెంకటేశ్వర్లు నేలకొండపల్లి ఎస్ టి ఓ హఫీజ్ చలపతి రావు రాంబాబు మరిపెడ ఏ .టి. ఓ కృష్ణకుమారి వినయ్ మహబూబాద్ ఏ .టి. ఓ శ్రీనివాస్ వెంకటాపురం ఎస్.టి. ఓ ప్రసాద్ డి.టి. ఓ మంచిర్యాల ఎస్.టి. ఓ రాజా సాహెబ్ హెచ్. డబ్ల్యు.ఓ ఫోరం అధ్యక్షులు కోట పాటి రుక్మారావుజిల్లా ఖజానా కార్యాలయం సిబ్బంది రవీంద్రబాబు నరేష్ అక్బర్ బాషా కృష్ణ ఇందిరా ట్రెజరీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎం వెంకటేశ్వర్లు మోహినుద్దీన్ కోలా వెంకటేశ్వర్లు ఏ సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ టి ఓ అశోక్ రెడ్డి వెంకటేశ్వరరావు విజయకుమార్ సార్ కుటుంబ సభ్యులు , మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ వైరా ఆధ్వర్యంలో విస్తృత సేవలు



వైరాసూర్యమేజర్ న్యూస్::

ఒక వ్యక్తిగా చేసే సేవలకన్నా సంఘటితంగా, సముదాయంగా క్లబ్ ఆధ్వర్యంలో చేసే సేవలు ఎక్కువ మందికి చేయవచ్చని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సాయిబాబా మందిరం నందు జరిగిన జనరల్ బాడీ సమావేశము నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ క్లబ్బు సేవా కార్యక్రమాలు ఇంకా విస్తరించాలని క్లబ్ సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి కి చెందిన బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి లాప్టాప్ ను అందజేసిన అనంతరం రెండు కిడ్నీలు దెబ్బతిని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న పెదరాంపురం కు చెందిన ఆటో కార్మికుడు నాగుల్ మీరాకు 12500/- రూపాయల మందులు నిమిత్తం క్లబ్ సభ్యుల సహకారంతో అందజేయగా, నూతనంగా క్లబ్లో చేరిన సభ్యులకు అందజేసిన కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు, రీజన్ చైర్మన్ డి పూర్ణచంద్రరావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

–సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆదివాసి గిరిజనులకు ఇల్లు లేనిప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు .సత్తుపల్లి మండలం చెరుకుపల్లి పంచాయతీ తుమ్మల నగర్ గ్రామంలో జరిగిన ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ఆదివాసీలందరికీ ఇందిర మహిళలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జరిగిన బహిరంగ సభలో ప్రకటించారని దీనికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున ఆదివాసి గిరిజనుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు .ప్రకటించిన విధంగా గిరిజనుల అనే గ్రామాల్లో అనేగ్లుగా ఇల్లు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ గుడిసెల్లో గుడారాల్లో తలదాచుకుని జీవనం సాగిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రకటనతో గిరిజనుల ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయా ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యేలు సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద జోక్యం చేసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లో కూడా గిరిజన ప్రాంతాలలో ఇల్లు లేని గుడిసె వాసులకు ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చి వారిని ఆదుకోవాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.



ముఖ్యంగా చెరుకుపల్లి పంచాయతీలో తుమ్మల నగర్ వాసులు గత పాతిక సంవత్సరాలుగా గుడిసెల్లో ఉంటున్నారని వారందరికీ ఇల్లు ఇవ్వాలని అదేవిధంగా ఎర్రగుంటపాడు యానాది లు వారు కూడా ఇల్లు లేక ఉన్న ఇల్లు ఎప్పుడు కూలిపోతాయి తెలియక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని వారికి అందరికీ ఇల్లు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పక్షాన విజ్ఞప్తి చేశారు . ఈ సమావేశంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం గద్దం కృష్ణయ్య తాటి రాజులు ధారబోయిన రాజు తాటి రాజమ్మ తాటి కుమారి గద్దం లక్ష్మి కుమారి ధారబోయిన రాజమ్మ కురుసంభద్రమ్మ రాధ తాటి రాధా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు వెంటనే వేయాలి... కోలా లక్ష్మీనారాయణ.

–రుణమాఫీ చేసి రైతులను ఆదు కోవాలి... షేక్ ఖాసీం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే తీర్చాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోల.లక్ష్మీనారాయణ,వైరా సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్కే.ఖాసీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని గుబ్బగుర్తి గ్రామంలో అంగోతు.భాష అధ్యక్షతన వైరా సబ్ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ ల హామీలు 100 రోజుల్లోనే అమలు చేస్తానని చెప్పి నేటి వరకు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడకుండా హామీలు నిర్వేర్చక పోవడంతో ప్రజలు బుద్ధి చెప్పిన సంఘటన గుర్తు చేస్తూ వ్యవసాయానికి పెట్టుబడి సహాయం,2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో పాల్గొన్న నాయకులు బి కిషన్. జి దసురు. పఠాన్ ఖాసింఖాన్. చల్ల ఉపేందర్. ఇస్లావత్ కృష్ణ. రెంటేగంగన్న. బి శంకర్. బి లచ్చన్న. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చలికాలంలో జాగ్రత్తలు పాటించాలి

## –బీపీ షుగర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

## –ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డా. టి పవన్ కుమార్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రజలు చలికాలంలో జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డా. టీ. పవన్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బీపీ షుగర్ కంటి ప్రత్యేక వైద్య క్యాంపు 51వ క్యాంప్ ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. 100 మంది పేషెంట్లకు ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, డి సాయికుమార్ లు వైద్య సేవలు అందించగా, సీపీఐ నాయకులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, మైనార్టీల గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు షేక్ హుసేన్, సంఘం జిల్లా నాయకులు కొంగర గోపి ల చేతుల మీదుగా మందులను పంపిణీ అందజేశారు. అనారోగ్య సమస్యలు ఉన్న



బాధితులు వైద్యుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో , సిపిఐ సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్ర రావు, టిడిపి మండల నాయకులు బంధం రంగయ్య, దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు యంగల గిరి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది చల్లా శంకర్‌కి విప్లవ జోహార్లు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం ప్రముఖ న్యాయవాది, పి డి ఎస్ యు మాజీ నాయకులు జీవితాంతం కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి జీవించిన కామ్రేడ్ చల్లా శంకర్ అర్ధరాత్రి రెండు గంటలకు గుండెపోటుతో మరణించారు. చల్లా శంకర్ భౌతికకాయానికి సి.పి. ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ అన్న , ఆవునూరి మధు పూలమాలవేసి జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి వారికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు.శ్వాస ఉన్నంతవరకు నీ ధ్యాస కమ్యూనిజమే... ఆశలు లేని, ఎల్లలు లేని గొప్ప ప్రపంచాన్ని శాసించిన ఓ విప్లవ కమ్యూనిస్టు యోదుడా నీకివే మా విప్లవ జోహార్లు అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

# ఉమ్మడి జిల్లా గవర్నర్‌గా కొత్త వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

–మర్యాదపూర్వకంగా గజమాల వేసి ఘనంగా సత్కరించిన

–కాన్ఫరెన్స్ చైర్మన్ రేగూరి హనుమంతరావు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం ఉమ్మడి జిల్లా గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్త వెంకటేశ్వరరావు ను గజమాలతో ఘనంగా సత్కరించిన నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు బృందం. 2024 సంవత్సరంలో గవర్నర్గా ఉన్న గుమ్మడవెల్లి శ్రీనివాస్ 2025 లో గవర్నర్ గా ఎన్నికైన కొత్త వెంకటేశ్వరరావు ని ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ కడవెండి శ్రీనివాస్, కాన్ఫరెన్స్ చైర్మన్ రేగూరి హనుమంతరావు, కార్పొరేటర్స్ పసుమర్తి శ్రీనివాస్,రామ్మోహన్, ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ గంప నాగేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్, చిదిర్యాల లింగయ్య, పోలిశెట్టి శివకుమార్, దోసపాటి వెంకటేశ్వరరావు, ఎర్ర సుజాత,రాధాకృష్ణ వరప్రసాద్ ధారా నరసింహారావు, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లా గవర్నర్‌గా కొత్త వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వాసవి గార్డెన్ నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి.106, వి.ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు ప్రముఖ మోటివేటర్ గంపా నాగేశ్వరరావు హాజరయ్యారు. ప్రస్తుత గవర్నర్ వాసవియన్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ గవర్నర్ కడవెండి శ్రీనివాసరావు నాలా సతీష్ దోసపాటి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు చిన్ని కృష్ణారావు పసుమర్తి రామ్మోహన్రావు 36 డివిజన్ కార్పొరేటర్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు పులిపాటి ప్రసాదు గోళ్ళ రాధాకృష్ణమూర్తి గెల్లా కృష్ణవేణి మా శెట్టి వరప్రసాద్ గుంటుపల్లి దివాకర్ గుప్తా పసుమర్తి సాంబశివరావు కోదుమూరి జగన్నాథం న్యాయవాదులు యాచవరపు గోవర్ధన్ రెడ్డి దిలీప్ చౌదరి. దిరిశాల కృష్ణారావు. ఆళ్ల నిరోషా. చంద్ర లీలామోహన్. శివ సుబ్రహ్మణ్యం. హెచ్చ హరిబాబు. ఆకుల సతీష్ ఆత్మకూరి వెంకట రామారావు బచ్చు మురళీకృష్ణ గార్లపాటి సంతోష్ కుమార్. తదితర ఆర్యవైశ్య ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు

# చలో హైద్రాబాద్‌కు తరలి వెళ్లిన మాలలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైద్రాబాద్ కార్యక్రమం కు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి బస్సులు తరలివెళ్లాయి. ర్యాలీ ని మండల అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాషం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాలల హక్కుల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై పునసమీక్షించుకోవాలని సూచించారు.లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బైరం సుందర్ రావు,తెలగమళ్ల నరేష్,దుంపల సుధాకర్,బీమాల రాంబాబు,బీమాల సౌభాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 2, డిసెంబర్ 2024

# మున్నూరు కాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా – కాంపెల్లి కనకేష్





## పాల్వంచలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం సమావేశం

**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాల్వంచలోని వర్తక సంఘం భవనంలో ఆదివారం పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపుల సమావేశం జరిగింది . ఈ సమావేశానికి పాల్వంచ పట్టణం , మండలం నుండి మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన మున్నూరు కాపులను ఉద్దేశించి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం పేరిట రాష్ట్ర కమిటీ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, ఆ కమిటీకి అనుబంధంగా పాల్వంచ పట్టణ , మండల కమిటీలు ఏర్పాటు చేయడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర కమిటీ ఏర్పాటైన కొద్ది రోజుల తర్వాత మూడు సంవత్సరాల క్రితం పాల్వంచ పట్టణ, మండల కమిటీలు ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేస్తే అప్పుడు కొంతమంది వ్యక్తుల వలన ఆ కమిటీల ఏర్పాటు వాయిదా పడిందని, వాయిదా పడటం వల్ల కొంతమంది మున్నూరు కాపు వ్యక్తులు , మున్నూరు కాపు కులమునకు సంబంధం లేని ఆంధ్రా ప్రాంతానికి చెందిన తూర్పుకాపులు, నాగేశపొల్లు కలిసి ఒక సంవత్సరం క్రితం పాల్వంచ పట్టణ మున్నూరు కాపు సంఘం అని రిజిస్ట్రేషన్ చేయించుకుని పాల్వంచలో మున్నూరు కాపు సంఘం అంటే వారిదేనని, తూర్పుకాపులు, నాగేశ పొల్లు 500 రూపాయలు తీసుకొని కుల సంఘం సర్టిఫికెట్లు జారి చేస్తూ వారికి సంబంధం లేని మున్నూరు కాపు కులాన్ని వారి కులం అని చెప్పు కోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనివలన నిజమైన తెలంగాణ మున్నూరు కాపులకు భవిష్యత్తులో తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నదని అందువలన ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఆంధ్ర ప్రాంతానికి చెందిన తూర్పుకాపులు, నాగేశపోళ్ళు మున్నూరు కాపు సంఘం పేరిట కమిటీలు ఏర్పాటు చేసుకుని మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు పొందడం వలన తెలంగాణ మున్నూరు కాపులు నష్టపోతున్నారని, వారు తప్పుడు సర్టిఫికెట్లను పొందడం కోసం దళారులను ఆశ్రయించి తహసిల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇవ్వడం వలన నిజమైన మున్నూరు కాపులు కుల ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకుంటే వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని, డబ్బులు ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తాము అనే పరిస్థితి వచ్చిందని నిజమైన మున్నూరు కాపులు వాళ్ళ కులం సర్టిఫికెట్ తీసుకోవడానికి డబ్బులు ఎందుకు చెల్లించాలన్నారు . నిజమైన తెలంగాణ మున్నూరు కాపులతో పాల్వంచ పట్టణ మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు, ఈ కమిటీలలో తూర్పు కాపులకు, నాగేశపొల్లకు అవకాశం ఉండదని చెప్పారు. అలాగే ఈ కమిటీలలో అవకాశం కావాలనుకునే సభ్యులు నిస్వార్థంగా మున్నూరు కాపులకు సేవ చేయాలన్నారు . మున్నూరు కాపులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించే విధంగా కృషి చేసే వారే ఈ కమిటీల్లో ఉండాలని అన్నారు . ఇప్పుడు ఏర్పడబోయే కమిటీలకు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ఆ తర్వాత హాజరైన పలువురు మున్నూరు కాపు నాయకులు సభను ఉద్దేశించి మున్నూరు కాపు కులస్తుల పలు సమస్యల పట్ల ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకులు చింత నాగరాజు, ఆకుల ఆనంద్, మిరియాల కమలాకర్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, తోట మల్లేశ్వరరావు, సాధం రామకృష్ణ, పత్తిపాటి శ్రీనివాసరావు, పూసల కొండలరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, ముళ్లపాటి శ్రీకాంత్, గ్రంధి రమేష్, సంగీతం లెనిన్, తోట శ్రీనివాసరావు, ముత్యాల శేఖర్, అల్లాడ రమేష్, అడపాల వెంగళరావు, గంధం నరసింహారావు, కనకం రామయ్య, భోగి లక్ష్మయ్య, రామిశెట్టి లక్ష్మణ్, తోట ప్రవీణ్, ధర్మపురి ప్రసాద్, పూజాల ప్రసాద్, జమ్ముల శివ, బాలినేని వీరయ్య, చిల్ల వెంకన్న, అన్నం ప్రభాకర్, బండారి సుధాకర్, బండారి క్రాంతి, వాసనశెట్టి వెంకటేశ్వర్లు, బండి వెంకన్న, మద్దిరాల అశోక్, కుమ్మరికుంట్ల నాగేశ్వరరావు, తోట లోహిత్ సాయి,గోవాడ గుణ, ముత్తినేని గోకుల్, ధర్మపురి రాము, తోట గోపి చరణ్, యమ్మన భాను తేజ, వేమా రాంబాబు, పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా నూతన జిఎంగా వీసం కృష్ణయ్య నియామకం



## సతీ సమేతంగా వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ బాధ్యతను స్వీకరణ

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ గా వీసం కృష్ణయ్య ఆదివారం నాడు వేద పండితుల మంత్రోచ్చారణ ల నడుమ సతీ సమేతంగా విచ్చేసి జిఎం ఛాంబర్ లో పదవి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన ఏరియా ఉన్నతాధికారులు, ఉద్యోగులతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, రాబోయే కాలంలో ఇల్లందు ఏరియా లోని కోయగూడెం, జెకె 5 ఓసి ల నుండి బొగ్గును వెలికి తీసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏరియాలో నెలకొన్న వివిధ రకాల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కా రానికి కృషి చేస్తానని, అదేవిధంగా ఉన్నతాధికారుల సహకారంతో నూతన బొగ్గు గనులను స్థాపించి బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందుకు పూర్వ వైభవాన్ని తెస్తానని అన్నారు. అయితే కృష్ణయ్య గతంలో ఇక్కడ మైనింగ్ ఇంజనీర్గా పని ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు.ఆ తర్వాత అంచలం చలుగా ఎదగగా నెలరోజుల క్రితం యజమాన్యం ఆయనను ఇల్లందు ఏరియా ఓఎస్డిగా ఇక్కడకు బదిలీ చేశారు. ఇప్పటివరకు జీఎం గా కొనసాగిన జాన్ ఆనంద్ పదవీ విరమణ విరమణ పొందడంతో ఆ స్థానంలో కృష్ణయ్య ను



యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు జిఎం ఆఫీస్ అధికారులు ఏరియా అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘ నాయకులు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పాల్వంచ ఆత్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా నాయకులు పైడి వెంకటేశ్వరరావు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచ పట్టణంలో ఉన్న ఆత్మ లింగాశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు మెచ్చ శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆదివారం ఆత్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం పైడి వెంకటేశ్వరరావును ఘనంగా శాలువాతో సత్కరించారు. స్వామివారిని దర్శించిన వారిలో మాజీ జడ్పిటిసి పైడితోపాటు ఆయన అభిమాని బొల్లికొండ ప్రభాకర్, మాజీ సర్పంచ్ తాటి పోతురాజు ఉన్నారు.



# మాలల సింహగర్జనకు భారీగా తరలి వెళ్లిన మాల మహానాడు నాయకులు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాదులో నిర్వహిస్తున్న మాలల సింహగర్జన బహిరంగ సభకు మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మాలలు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం మాలమహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ ఆద్వర్యంలో సుమారు 100 మంది రెండు బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం మతోన్మాద కుట్రలతో రాజ్యాంగాన్ని రద్దు పరచడం కోసం గట్టి ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే క్రిమిలేయర్ క్రిస్టియన్లకు రిజర్వేషన్లు కల్పనపై అనేక అంశాలు పెడుతున్నారని. షెడ్యూల్ కులాల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెంటనే నిలుపుదల చేసి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రామారావు, ఎల్లయ్య, రాములు, నాగరాజు, మంగయ్య, విజయరావు, సీతయ్య, తలారి వెంకటి, రామారావు, బడుగు సీతారాములు, రాజారావు, బాలకృష్ణ, రామకృష్ణ, మధు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఇల్లందు సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య

## ఘనంగా సన్మానించిన ఏఐటియుసి ప్రతినిధి బృందం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను ఆదివారం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సారయ్య ,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజా రామ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నూతన జీఎం వీసం కృష్ణయ్య ను కలిసిన ఎఐటియుసి ప్రతినిధి బృందం పలు అంశాలపై చర్చించారు. నూతన జెకె ఓసి ప్రాజెక్టును త్వరగతిన ప్రారంభించాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నూతన జీఎం వీసం కృష్ణయ్యకు తెలిపారు. అందుకు జిఎం సానుకూలంగా స్పందించారనీ, త్వరగతిన అన్ని సమస్యలు పరిష్కరించుటకు హామీ ఇచ్చారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్రాంచి సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శులు కె సుందర్, లచ్చిరామ్, షేక్ సర్వర్ జీ వీరన్న,సామల శ్రీనివాస్,దాట్ల వేంకటేశ్వర్లు, పి యుగేందర్, రవీ కుమార్ ,జక్కుల శ్రీనివాస్ ,తిరుపతి, ఇబ్రహీం,పేరుగు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం

## ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐ.ఎన్.టియు.సి యూనియన్ కృషి చేస్తుందని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు . కార్మికుల అనుమతి మేరకే ఐఎన్టీయూసీ యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టామని , కల్లబొల్లి మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచినటువంటి ఏ.ఐ.టీ.యూ.సీ యూనియన్ ఇప్పటికైనా కార్మికుల పక్షాన ఉండాలన్నారు . కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని , కార్మికుల పక్షాన పని చేసేటటువంటి ఐఎన్టీయూసీ యూనియన్ పై విమర్శలు మానుకోవాలని, ఇటీవల జరిగినటువంటి కార్పొరేట్ స్ట్రక్చర్ మీటింగ్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఏ ఒక్క హక్కును కూడా పూర్తిస్థాయిలో యాజమాన్యాన్ని ఒప్పించకపోవడంపై కార్మిక వర్గం అసహనం వ్యక్తం చేస్తున్నారు . గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చినటువంటి ఏఐటియుసి యూనియన్ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్నటువంటి సొంత ఇంటి కల , మారు పేర్లు గాని , సూటబుల్ జాబ్ , ఓవర్ మెన్స్ , సూపర్వైజర్ స్టాఫ్ , ఈపి ఆపరేటర్స్ , వివిధ డిపార్ట్మెంట్లో పని చేసేటటువంటి ఉద్యోగుల క్యాడర్ స్కీమ్ వంటి పలు అంశాలపై ఎలాంటి స్పష్టత లేకపోవడంపై కార్మికులు అయోమయంలో ఉన్న పరిస్థితి నెలకొందన్నారు.కార్మికుల సంక్షేమం కోసం ఏ ఐ టి యూ సి నాయకులు ఏం సాధించారని తమపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు . ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు సంబంధించినటువంటి అనేక హక్కుల సాధనలో , కార్మికుల సంక్షేమం విషయంలో, నూతన హక్కుల విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలిపారు .

# సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తుచేసుకోండి

## మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** విద్యా సంవత్సరం 2024 పాల్ సీజన్ కు విదేశాల్లో ఉన్నత విద్యలను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థుల కొరకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సీఎం ఓవర్సీస్ పథకానికి అర్హులైన విధ్యార్దులు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఐదు లక్షల రూపాయల లోపు కలిగి, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, సౌత్ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ దేశాలలో పీజీ, పీహెచ్.డి లలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు డిసెంబర్ 31 వ తేదీ లోపు సంబంధిత ధృవీకరణ పత్రాలతో వెబ్ సైట్‌లో ఆన్లైన్ చేసిన హార్డ్ కాపీ మరియు సంబంధిత పత్రాలను జిల్లా కలెక్టరేట్ లలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయాలలో సమర్పించాలని తెలిపారు. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన వారికి 20 లక్షల రూపాయలతో పాటు విమాన చార్జీల నిమిత్తం రూ 60 వేలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 నంబర్ కు సంప్రదించాలని అన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని 4 ఇంక్లైన్ గ్రామపంచాయతీ పరిధిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా 4 ఇంక్లైన్ ఐటిఐ వెనుకాల నుంచి ధన్బాద్ కు పోయే రోడ్డు కు ఇరువైపులా చెత్తా, చెదారం, పిచ్చి పిచ్చి మొక్కలు తొలగించారు. ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు ముఖ్యంగా సెండ్ జోసఫ్ స్కూల్ కు వెళ్లే స్కూల్ విద్యార్థులకు పాములు, తేలులు వంటి విష జంతువుల నుంచి ప్రమాదం పొంచి ఉన్నదని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ సెక్రెటరీకి ఆ గ్రామ నివాసి రంజిత్ తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు బిజెపి పార్టీ మండల కార్యదర్శి బడే రమేష్, సొప్పరి క్రాంతి, గంటా శీను, రాజేశ్వరి, ఉమ శంకర్,వీరబాబు, ఎస్ లక్ష్మి,రాధా తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాల జిల్లా స్థాయి పోటీలలో ఇల్లందు భారత్ స్కూల్ మాన్వితకు తృతీయ బహుమతి



**ఇల్లందు టౌన్ ,సూర్య( మేజర్ న్యూస్)-** విశ్వ హిందూ పరిషత్ వారు నిర్వహించిన భగవద్గీత శ్లోకాల జిల్లా స్థాయి పోటీలలో ఇల్లందు భారత్ స్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న బాలిక మాన్వితకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ మేరకు భారత్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్నారి మాన్వితకు సబ్ జూనియర్లలో జిల్లా స్థాయి తృతీయ బహుమతి లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆయన అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ప్రతి పేదవాడి గడపకు సంక్షేమ పథకాలు అందాలి

## శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి పేదవాడి గడపకు సంక్షేమ పథకాలు అందాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా ఇందిరమ్మ కమిటీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన ఆదివారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపిసిసి కమిటీ ప్రధాన కార్యదర్శి బీరుగని సౌజన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే బాధ్యత పార్టీ కేడర్ పైనే ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతి ఒక్కరూ గెలిపిస్తారని ఆకాంక్షను వెలుబుచ్చారు. పట్టణ కాంగ్రెస్ నాయకత్వం త్వరితగతిన వార్డు నాయకుల కార్యకర్తల అభిప్రాయాలు తీసుకొని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయాలనికోరారు.గత ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా పది సంవత్సరాలు పబ్బం గడిపాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఇప్పటికే ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రూ 500 లకే సిలిండర్, రైతు రుణమాఫీ, అతి త్వరలో ఇందిరమ్మ ఇల్లులు ఈ ప్రభుత్వం ఇవ్వబోతుందన్నారు. అనంతరం బీరు గాని సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత కలిగిన పేదవారందరికీ అన్ని సేవల కు అనుగుణంగా డిజిటల్ రేషన్ కార్డ్ త్వరలో రాబోతుంది అని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుగా పేదలకు అందేలా నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే వారికి రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పార్టీపై ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను కార్యకర్తలు నాయకులు వెంటనే తిప్పి కొట్టాలన్నారు. గత ప్రభుత్వాల్లో రాజకీయ నాయకులు దళిత బంధు పై కమిషన్లు అందుకొని ప్రజలను మోసం చేశారన్నారు. గత ప్రభుత్వంలో కబ్జాలు దంధాలుచేస్తూ అధికారులని వారి పనిని వారు చేసుకొని ఇవ్వకుండా స్టేషన్లలో సెటిల్మెంట్లు చేసేవారనీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదనీ, అధికారులంతా వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ గోచికొండ శ్రీదేవి, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఇల్లందు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, కౌన్సిలర్స్ , 24 వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





## వందలాదిగా తరలివచ్చిన స్వాములు

## భక్తి పరవశంలో మునిగిపోయిన భక్తజనం

## శరణు ఘోషలతో మారుమోగిన ఈ బయ్యారం,పోతురెడ్డిపల్లి

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శనివారం రాత్రి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజకు పినపాక మణుగూరు, కరకగూడెం తదితర ప్రాంతాల నుండి అయ్యప్ప, శివ, భవాని గోవింద స్వాములు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గణపతి పూజ కలశం పూజలు అనంతరం సాంబ, సిద్ధల హుస్సేన్, గురుస్వాముల మధురతి మధురా గానంతో భక్తులను, స్వాములను భక్తి పరవశంలో మునిగిపోయారు. శరణు శరణు శరణు అయ్యప్ప స్వామి అనే గానం తో బయ్యారం, పోతిరెడ్డిపల్లి ప్రాంగణం అంతా మారుమోగిపోయింది. అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమం ఎంతో కన్నులు పండుగగా సాగింది. తాము కోరిన కోరికలు తీరాలంటూ పదునెట్టంబడి వద్ద భక్తులు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం అభిషేకం పూజలు చేసిన స్వాముల వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రవి గురుస్వామి, భరత్ గురుస్వామి, అశోక్, వీరబాబు జగదీష్, సిద్దు, బాను, తదితరులు పాల్గొన్నారు.

# కాపులు శక్తి ఏమిటో చూపెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది




## మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)-** కార్తీక మాసం చివరి రోజున ఆదివారం మండల కేంద్రమైన సుజాతనగర్ లో కాపు సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వాన భోజనాలు కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, గడల శ్రీనివాస్ రావు, మండల కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనమా జ్యోతి ప్రజ్వలన చేసి వనభోజన కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాజీ మంత్రి వనమా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు మాట్లాడుతూ కాపులు ఐక్యంగా ఉండి ప్రతి సమస్యపై సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. ఈ సందర్భంగా వనభోజన కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులకు కుల సంఘం పెద్దలకు పట్టు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేశారు. వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని రాఘవేంద్రరావు పేరుపేరునా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం





### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ ఆదివారం ఓల్డ్ డిపో కొత్తగూడెం నుండి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పాటించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగ చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాధని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన, అవసరం అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైన అనుమానం ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎల్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ న్యాయవాది మెండు రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పై బిఆర్ఎస్ బురదచల్లే ప్రయత్నం

### సంక్షేమ హాస్టళ్లలో అధికారుల అలసత్వాన్ని ప్రభుత్వం సహించదు

### ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేకపోతున్నారు

### ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని మంచి రోజులే

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవాలలో ప్రజలంతా సంబరాలు జరుపుకుంటుంటే బిఆర్ఎస్ ప్రజల సంతోషాన్ని చూడలేక కళ్ళల్లో నిప్పులు పోసుకుంటుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ సహనం కోల్పోయి అవాస్తవాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. నేడు బిఆర్ఎస్ గురుకుల, బడిబాట కార్యక్రమం నిర్వహించడం దెయ్యాలు వేదాలు వల్లించడం మాదిరిగా ఉందన్నారు. గురుకుల సంక్షేమ హాస్టల్లో జరిగిన ఘటనపై ప్రభుత్వం విచారణను వేగవంతం చేసిందని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లు,గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కు పాల్పడిన ఘటనలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు,అధికారుల ప్రమేయంపై విచారణ జరుగుతోందని తెలిపారు. బిఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్ర పూరీతమైన వ్యవహారాన్ని నడిపిస్తున్నారని, సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి తీరుతామన్నారు.రైతులు పండించిన వడ్లకు మద్దతు ధర రూ 2320 లు చెల్లెస్తూ,రూ 500 బోనస్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ రూ 500 లకు ఇస్తున్నామని,త్వరలో ప్రతి మహిళకు రూ 2500లు ప్రతి నెల అందించే కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టబోతోందని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని, వృద్ధులకు పెన్షన్ పెంచి ఇచ్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. మండల అధికారులు ప్రతి రోజు హాస్టల్,పాఠశాలల్లో పర్యటించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ఈ నాయక్ కుమారుడు విగ్నేష్ పుట్టినరోజు సందర్బంగా కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రోకటి సురేష్, వేల్పుల నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్దన్, నవీన్ రాథోడ్, మోదుగు రామకృష్ణ, ధర్మరాజుల వెంకటనారాయణ, లకావత్ లచ్చునాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరావు,షేక్ సుభాని, మహబూబ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కొరకు వ్రాత పరీక్ష



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ (టి అండ్ ఎస్ గ్రేడ్-ఈ) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు.‘12’ ఖాళీలకు గాను అర్హులయిన ‘542’ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ‘469’ మంది అభ్యర్థులు హాజరయ్యారు.ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్‌సి కె.శ్రీనివాస రావు ,జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు.

## ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర డిజాస్టర్ టీం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటించినందున జిల్లా అధికారులందరూ అందుబాటులో ఉండరని, నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మాలల సింహగర్జన సభకు భారీగా తరలిన మాల మహానాడు కార్యకర్తలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సికింద్రాబాద్ లో జరిగే మాల మహానాడు సింహ గర్జన మహాసభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని మాల మహానాడు మండల అధ్యక్షులు కరకపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేమూరి సత్యంలు తెలిపారు. మాల జాతి ప్రజలు వారి హక్కుల కోస సాధన కోసం ఆదివారం మధ్యాహ్నం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన మహాసంగ్రామ సింహ గర్జన మహాసభకు మాల కమ్యూనిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసంగ్రామ సింహ గర్జన మహాసభను జయప్రదం చేసినందుకు మండల మాల మహానాడు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. మాలకులస్తులు వారి ఐక్యతను చాటుకు న్యాయబద్ధమైన హక్కుల సాధనకు కార్యోముకులై సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నులకతాటి శ్రీనివాస్ రావు, గాడుదుల ప్రసాద్, బాబు, దాసు, పరమ స్వామిదాస్, చంద్రబాబు, యాకయ్య, దారం శ్రీను, మద్దెల రాములు, మలిపేద్ది కనకరత్నం, రాము, నిట్ట చిరంజీవి, సంజీవరావు, కమలాకర్, స్టాలిన్, తదితరులు తరలి వెళ్లారు.

# రైతులకు టార్పాలిన్ కవర్లు అందజేయాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్



**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)-** రైతులకు టార్పాలిన్ కవర్లు అందజేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్ డిమాండ్ చేసారు. ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు తుఫాన్లు వస్తున్న కారణంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఆరబెట్టేందుకు టార్పాలిన్లు అవసరం ఉందని, తేమ శాతం తగ్గించేందుకు ధాన్యాన్ని ఆరపెడుతున్నారన్నారు.పంటను రక్షించేందుకు టార్పాలిన్ల పట్టాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షానికి, మంచుకు తడిస్తే తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ధరలో కోత విధిస్తారని చెబుతున్నారని, ప్రభుత్వాలు రాయితీపై ఒక్క టార్పాలిన్ పంపిణీ చేయలేదన్నారు. రైతులు అధిక ధర చెల్లించి ప్రైవేటు వ్యాపారులు చెప్పిన ధరకే కొనుగోలు చేస్తున్నారు.ప్రభుత్వం జోక్యం చేసుకొని మరలా రాయితీపై పట్టాలు పంపిణీ చేసి అండగా ఉండాలని, ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి అన్నారు.

# కనగాల పేరయ్యను పరామర్శించిన పైడి వెంకటేశ్వరరావు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో1982 నుంచి తుమ్మల అనుచరునిగా ఉంటున్న ఇల్లందు పట్టణానికి చెందిన కనగాల పేరయ్య ను దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, భద్రాచలం కు చెందిన ప్రముఖ వ్యక్తి రసూల్ భాయ్ ఆదివారం ఆయన నివాస గృహానికి వచ్చి పరామర్శించారు. పేరయ్య కొంతకాలంగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంఘటన తెలుసుకొని తెలుసుకొని వచ్చినట్టు వారు తెలిపారు. సందర్భంగా వారు పేరయ్య ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని గత విషయాలు గుర్తు చేసుకున్నారు. వారితో పాటు తుమ్మల అనుచరులు ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌరిశెట్టి సత్యనారాయణ, ప్రభునాథ్ యాదవ్, కొప్పుల సమ్మయ్య, పులిగండ్ల మాధవరావు, పాల్వంచ తుమ్మల అనుచరులు పేరయ్య ను పరామర్శించారు.

# దూం దాం గా ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం....

-ఏడాది కాలం ప్రజా ప్రభుత్వ విజయాలపై కళా ప్రదర్శనలు
-ఆరు గ్యారంటీలతో అభివృద్ధికి బాటలు
-ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన
-ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో ఆకట్టుకున్న అంతడుపుల నాగరాజు బృందం నాటక, గేయ, నృత్య కళా ప్రదర్శనలు













**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విజయోత్సవాలు తెలియజేస్తూ నిర్వహించిన నాటక, నృత్య కళాప్రదర్శనలు దుం దాం గా కొనసాగి ఆకట్టుకున్నాయి. ఆదివారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండల కేంద్రం నాయుడుపేట చౌరస్తాలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీ లతో అభివృద్ధికి బాటలు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే ప్రజా పాలన వచ్చిందని, సింగరేణి బొగ్గు అగ్గి మాది, ప్రభుత్వం వచ్చిన వెంటనే కొలవుల జాతర వచ్చింది, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలకు మద్దతు ధర, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, వచ్చింది వచ్చింది పల్లెలకు పండుగ సందడి, మా తెలంగాణ కోటి రతనాల వీణ, జై తెలంగాణ అని ఏడాది కాలంలో ప్రజా ప్రభుత్వవిజయాలను తెలియజేస్తూ అంతడుపుల నాగరాజు సారథ్యంలో నాటక, గేయ రూపంలో ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకుముందు సాంస్కృతిక సారథి కళాకారులచే తెలంగాణలో రైతే రాజు అయ్యే, రైతుల నేస్తం మన రేవంత్ అన్న అని పాడిన గేయం అందరిని ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి/ మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ఎం.పి.డి. ఓ. కుమార్, ఖమ్మం రూరల్ మండలం



తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్త రామారావు మృతి

### -పలువురి నివాళి



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**
సిపిఐ సీనియర్ కార్యకర్త తాళ్లూరి రామారావు (65) ఆదివారం మృతి చెందారు. -ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన తాళ్లూరి రామారావు బతుకు దెరువు కోసం ఖమ్మం వచ్చి టేకులపల్లిలోని లక్ష్మి నగర్ కాలనీలో -నివాసం ఉంటున్నారు. సిపిఐ నాయకులు నల్లమోతు పిచ్చయ్య అనుచరుడిగా రామారావు పార్టీ -నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తుదిశ్వాస వరకు ఎర్ర జెండా నీడన జీవించారు. ఈ -ఏడాది కూడా సిపిఐ శత వసంతాల సందర్భంగా పార్టీ సభ్యునిగా చేరారు. రామారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు రామారావు ఇంటికి వెళ్లి మృతదేహంపై అరుణపతాకాన్ని ఉంచి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామారావు మృతితో కమ్యూనిస్టు పార్టీ ఒక -నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, ప్రజా సంఘాల నాయకులు స్వర్ణ రాయప్ప, నర్సింహారావు తదితరులున్నారు.

## NRI పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం - వన సమారాధన









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్న NRI పేరెంట్స్ అసోసియేషన్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. ఆదివారం NRI పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెరుకూరి మామిడి తోటలో ఆత్మీయ సమ్మేళనం - వన సమారాధన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కానూరి హిమబిందు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండియా నుండి విదేశాలకు చదువు, ఉద్యోగాల రీత్యా వెళ్లేవారికి సలహాలు, సూచనలు చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసి యేషన్ ఏర్పడిందని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బత్తినేని నీరజ, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ హనుమంతరావు, సహాయ కార్యదర్శులు వై.శ్రీనివాస రావు, పి.రాధాకృష్ణ, ట్రజరర్ ఎస్. నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, ఎం.స్వరూప రాణి, పి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 1 ఖమ్మం నగరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం కార్పొరేషన్ లోని 8వ డివిజన్ వైయస్సార్ కాలనీలో డివిజన్ నాయకురాలు మేకల సత్యవతి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై కార్యకర్తలందరూ అభిమానులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్న ప్రమాద బీమా సౌకర్యాన్ని 2024-26 సంవత్సరానికి 5 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది అని అన్నారు ఈ సభ్యత్వ నమోదుకు ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య, పార్లమెంటు అడహాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్, ఖమ్మం నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు, ఆర్.నాగాచారి సృజన తదితరులు పాల్గొన్నారు